ప్రజాశక్తి

ఆదివారం 5 అక్టోబర్ 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

విమానాశ్రయంపై తర్జన భర్జన

రాజధానిలో స్థల సేకరణ పై కొనసాగుతున్న సర్వే

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజధాని అమరావతి పరిధిలో నూతనంగా విమానాశ్రయం నెలకొల్పటానికి శుక్రవారం జరిగిన రాష్ట్ర మంత్రి మండలిలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే విమానాశ్రయం ఏర్పాటుపై ఇప్పటికే పలు ప్రాంతాలను పరిశీలించిన అధికారులు స్థలం ఎంపికపై ఇంకా ఒక స్పష్టమైన నిర్ణయానికి రాలేకపోయారు. కృష్ణాజిల్లా గన్నవరం విమానాశ్రయం అమరావతికి దగ్గరలో ఉన్నప్పటికీ రాజధాని నుంచి విజయవాడ మీదుగా గన్నవరం వెళ్లడానికి కనీసం గంటన్నరకు పైగా సమయం పడుతుంది. గన్నవరం వెళ్లడానికి ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయనీ భావించిన ప్రభుత్వం అమరావతి పరిధిలో నూతన విమానాశ్రయం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తోంది. రాజధాని పరిధిలో ఏర్పాటు అయ్యే నూతన పరిశ్రమలకి చెందిన పారిశ్రామికవేత్తలు, విద్యా, వైద్య సంస్థల నిర్వాహకులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని వివిధ శాఖల ఉన్నతాధికారులకు, ప్రజా ప్రతినిధులకి అమరావతికి సమీపంలో మరో విమానాశ్రయం అవసరమని ప్రభుత్వం భావిస్తోంది. రాజధాని లోని 29 గ్రామాలతో పాటు పరిసర ప్రాంతాల్లోని తాడికొండ, అమరావతి మండలాల్లోని వివిధ గ్రామాలను అధికారులు ఇటీవల పరిశీలించారు. వీటిపై కేంద్ర విమానయాన సంస్థకు ప్రతిపాదనలు పంపారు. అయితే 29 గ్రామాల పరిధిలో విమానాశ్రయం ఏర్పాటుకు అనువైన స్థలం ఎంపిక కాలేదు. అలాగే అమరావతి మండలంలోని కృష్ణా పరివాహక ప్రాంతం ఎక్కువగా ఉండటంతో పాటు కొండలు కూడా ఎక్కువగా ఉండటం వల్ల ఇప్పటి వరకూ విమానయాన శాఖ అధికారులు అభ్యంతరాలు తెలిపారు. దీంతో స్థలం ఎంపికపై ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని అధికార వర్గాలు చెబుతున్నాయి. తాడికొండలో కూడా కొండ ప్రాంతం ఎక్కువగా ఉండటం, కొండపై శివాలయం ఉండటం వల్ల ఈ ప్రాంతాన్ని కూడా ఎంపిక చేయటానికి విమానయాన సంస్థ అధికారులు సుముఖత చూపలేదు. ఒక దశలో తాడికొండలోని శివాలయం ఉన్న కొండ ఎత్తును తగ్గించేందుకు ఆలోచన చేసినప్పటికీ ఈ కొండ పై శివాలయం ఉండటం వల్ల సెంటీమెంటుగా ఆలయం జోలికి వెళ్లకూడదని నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో తాడికొండ మండలంలోని పొన్నెకల్లు గ్రామం నుంచి పాములపాడు, రావెల, బండారుపల్లి గ్రామాల వరకు తాజాగా సర్వే జరుగుతున్నట్టు తెలిసింది. మేడికొండూరు, తాడికొండ మండలాల మధ్యలో 5000 ఎకరాల విస్తీర్ణంలో కొత్త విమానాశ్రయం ఏర్పాటుకు ప్రభుత్వం తాజాగా కసరత్తు చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. నూతన విమానాశ్రయం ఏర్పాటులో భాగంగానే రెండో విడత భూ సమీకరణ చేయాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. విమానాశ్రయ స్థలం ఖరారు కాకపోవటంతో ఏయే ప్రాంతాల్లో రెండో విడత భూ సమీకరణ చేయాలన్న అంశంపై కూడా ప్రభుత్వ ఇంకా పూర్తిస్థాయిలో తుది నిర్ణయం తీసుకోలేదు. రెండో విడత భూ సమీకరణకు కొన్ని గ్రామాల వారు విముఖత చూపుతుండటంతో అవసరం అయితే 2013 భూ సేకరణ చట్టం ప్రకారం సేకరణకు వెళ్ళాలని ప్రభుత్వం సిఆర్‌డిఏ అధికారులకు సూచించింది. మలి విడత భూ సమీకరణపై ఇప్పటి వరకు స్పష్టమైన ఆదేశాలు రాలేదు. భూ సమీకరణలో అవలంభించాల్సిన పద్ధతులు, రైతులకు కలిగించే ప్రయోజనాలు, సౌకర్యాలపై ఉత్తర్వులు ఇచ్చినా ఇంకా పూర్తి స్థాయిలో నోటిఫికేషన్‌లు విడుదల కాలేదు. దీంతో మలివిడత సమీకరణ ఉంటుందా లేక సేకరణ ద్వారా తీసుకుంటారా ఇంకా స్పష్టత రాలేదు.

ఆటో డ్రైవర్లకు మెగా చెక్కును అందజేస్తున్న కేంద్ర మంత్రి పెమ్మసాని, ఎమ్మెల్యే మాధవి, కలెక్టర్ తదితరులు

పరిపాలనలో అనుభవం ప్రధానం

కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఘనంగా 'ఆటో డ్రైవర్లకు ఆర్థిక చేయూత'

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

నరసరావుపేటలో ఆటో నడుపుతున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు

ఒక అనుభవజ్ఞుడైన ఆటో డ్రైవర్ ఒక కుటుంబాన్ని ఎలా అయితే సురక్షితంగా తీసుకు వెళ్తారో.. 40 ఏళ్ల అనుభవం కలిగిన చంద్రబాబు నాయుడు సిఎంగా రాష్ట్రాన్ని అభివృద్ధిలో భద్రంగా ముందుకు తీసుకువెళ్తున్నారని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఆటో డ్రైవర్ల సేవలో' పథకం ద్వారా ఆటోలు, మ్యాక్స్ క్యాబ్,మోటర్ క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి రూ. 15వేల ఆర్థిక సాయం అందజేసే పథకాన్ని గుంటూరు రెవెన్యూ కల్యాణ మండపంలో శనివారం ఆయన ప్రారంభించారు. అంతకు ముందు గుంటూరు ట్రావెలర్స్ బంగ్లా నుంచి రెవెన్యూ కల్యాణ మండపం వరకు ఆటో డ్రైవర్లు 200కు పైగా ఆటోలతో భారీ ర్యాలీ ఏర్పాటు చేశారు. ఈ ర్యాలీలో పాల్గొన్న కేంద్రమంత్రి పెమ్మసాని ఖాకి చొక్కా ధరించి ర్యాలీ ఆసాంతం ఆటోలో ప్రయాణించారు. రాష్ట్రాన్ని భద్రంగా గమ్యానికి తీసుకెళ్లడానికి చంద్రబాబు కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా జరిగిన సభలో

2లో

సమావేశంలో మాట్లాడుతున్న ప్రజాసంఘాల నాయకులు

7న పనిగంటల పెంపుదలపై నిరసన

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ప్రభుత్వం 8 గంటల పనివిధానం బదులు, 13 గంటల పనివిధానం బిల్లును అసెంబ్లీలో ఆమోదించటాన్ని నిరశిస్తూ ఈనెల 7న గుంటూరులోని బిఆర్ అంబేద్కర్ సెంటర్‌లో నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కార్మిక, వ్యవసాయ కార్మిక, రైతు సంఘాల నాయకులు తెలిపారు. శనివారం బ్రాడీపేటలోని పిఎల్‌రావు భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు, వ్యవసాయా కార్మిక సంఘం, రైతు సంఘం జిల్లా కార్యదర్శులు ఈమని అప్పారావు, కె.అజయ్‌కుమార్, కౌలు రైతు సంఘం సీనియర్ నాయకులు పాశం రామారావు, జిల్లా అధ్యక్షులు బి.రామకృష్ణ మాట్లాడారు.కేంద్రంలోని బిజెపి విధానాలనే రాష్ట్రంలో టిడిపి అనుసరిస్తుందని, కార్మికులను కార్పొరేట్లకు కట్టుబానిసలుగా మార్చేందుకు పనిగంటలు పెంచిందన్నారు. ఒక వైపు పేదరికం, నిరుద్యోగం పెరుగుతుంటే, పనిగంటల పెంపు ఈ సమస్యలను మరింత పెంచుతుందన్నారు. ఉపాధి అవకాశాలు విస్తృతం చేసి, ప్రజల కొనుగోలు శక్తి పెంచాల్సిన తరుణంలో పనిగంటల కుదింపు సరికాదన్నారు. తక్షణమే కార్మిక వ్యతిరక చర్యను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా కేంద్రం రాజ్యాంగానికి, లౌకిక విధానానికి తూట్లు పొడుస్తూ మతోన్మాద విధానాలు అలవలంబిస్తుందన్నారు. ఈ విధానాలపై ఈనెల 7న జరిగే నిరసనలో కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

దోషులను కఠినంగా శిక్షించాలి : కెవిపిఎస్ 7లో

డెల్టా రైతులను వెంటాడుతున్న ముంపు
వీక్షణం 8లో

పర్యాటక ప్రాంతాల్లో లిడ్ క్యాప్ స్టాళ్ళు ఏర్పాటు 6లో
పర్యాటక మంత్రి కందుల దుర్గేష్

చేనేత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

6,7 చేనేతకార్మిక సంఘం రాష్ట్ర మహాసభ

ప్రజాశక్తి-సత్తెనపల్లి

ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం 11వ రాష్ట్ర మహాసభ సత్తెనపల్లిలో అక్టోబర్ 6, 7 తేదీలలో నిర్వహిస్తామని ఏర్పాట్లు అన్ని పూర్తయ్యాయని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టా శివ దుర్గారావు అన్నారు. ఈ మేరకు ఆయన మహాసభల ప్రాంగణం ఆర్చీ వద్ద కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత చేనేతపై ఎటువంటి టాక్స్‌లు లేవని, కానీ వాజ్ పాయ్ ప్రభుత్వంలో చేనేత పరిశ్రమకు ఉపయోగపడే శిలపలనూరు తయారు చేయాల్సిన అవసరం లేదని చెప్పిందని తెలిపారు. దీంతో ఆగ్రహిం చిన చేనేత కార్మికులు ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేయడంతో ఆ తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నదని అన్నారు. కానీ మళ్ళీ అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం చేనేత పై జిఎస్టి వేసి చేనేత పరిశ్రమను సర్వనాశనం చేసిందని అన్నారు. అప్పటినుండి నూలుపై ఐదు శాతం, కెమికల్స్, రంగులపై 18శాతం, తయారైన బట్టపై 5 నుండి 10 శాతం జీఎస్టీ వేసి చేనేత పరిశ్రమను దివాలా తీయించిందని అన్నారు. బట్ట తయారయ్యేటప్పటికీ మొత్తం పన్నులు 48 శాతం నుండి 52 శాతం వరకు ఉన్నాయని అన్నారు. గత నెలలో జీఎస్టీ తగ్గించామని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం యారన్ పై ఉన్న ఐదు శాతం జీఎస్టీని ఏమాత్రం తగ్గించలేదని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం చేనేతకు బడ్జెట్లో కేవలం రూ.200 కోట్లు కేటాయించి చేనేత రంగాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. ఆ తర్వాత టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి

2లో

6,7 పల్నాడులో చేనేత రాష్ట్ర మహాసభ

(మొదటి పేజీ తరువాయి)

సంవత్సరంన్నర అయిన నేతన్న నేస్తం లేదని, చేనేత రంగానికి, సహకార రంగానికి నిధులు లేకుండా చేసిందని అన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 6,7 తేదీలలో సత్తెనపల్లిలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం 11వ రాష్ట్ర మహాసభ జరుగుతున్నాయని అన్నారు. ఈ మహాసభలలో చేనేత రంగం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై చర్చించి చేనేత రంగాన్ని పరిరక్షించేందుకు తీసుకోవలసిన చర్యలను, కార్యచరణ ప్రణాళికను రూపొందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా మహాసభల ప్రారంభం రోజున 6వ తేదీన సత్తెనపల్లి పట్టణంలో చేనేత కార్మికుల భారీ ప్రదర్శన జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి అనుముల వీరబ్రహ్మం, కమిటీ సభ్యులు పి ప్రభాకర్, జి సుసులోవ్, మల్లాల గురవయ్య, బాత్రా పానకాలు, జి. యేసు రత్నం,ఆవాజ్ సంఘం నాయకులు షేక్ మస్తాన్ వల్లి తదితరులు పాల్గొన్నారు.

పరిపాలనలో అనుభవం ప్రధానం : పెమ్మసాని

(మొదటి పేజీ తరువాయి)

ఆయన తెలిపారు. గతంలో వైసిపి ప్రభుత్వం ఆటో వారికి రూ.10 వేలు ఇచ్చినా రహదారులను అభివృద్ధి చేయకపోవడం వల్ల ప్రజలు, ఆటో డ్రైవర్లు ఎన్నో ఇబ్బందులు పడ్డారని తెలిపారు. అలాగే ఆటో వారికి రూ.20వేల గ్రీన్ టాక్స్ వసూలు చేశారని తెలిపారు. ఈ టాక్సును కూటమి ప్రభుత్వం రూ.3 వేలుకు తగ్గించిందని తెలిపారు. ఒకప్పుడు అధికారులు విచ్చలవిడిగా చలానాలు వసూలు చేసేవారు ఇప్పుడు అలాంటి ఇబ్బంది లేదన్నారు. గుంటూరులో నిర్మాణం అవుతున్న ఆర్.ఓ.బీలు అన్ని సిద్ధమైతే నగరంలో ఎక్కడా కూడా ట్రాఫిక్ సమస్యలు ఉండవన్నారు. డ్రైవర్లు లైఫ్ ఇన్సూరెన్స్, యాక్సిడెంట్లు ఇన్సూరెన్స్ తీసుకుంటే మీ కుటుంబానికి ఒక భద్రత ఏర్పడుతుందని సూచించారు.

మహిళలను, పిల్లలను, వృద్ధులను తీసుకువెళ్లేటప్పుడు ఆటో డ్రైవర్లు వాళ్ళకి గౌరవం ఇవ్వడం కనీస ధర్మం అన్నారు. ఎవరైనా ఆటోలలో నగదు, నగలు మర్చిపోతే వాళ్లకి వెనక్కి తిరిగి వెళ్లి ఇవ్వడం ద్వారా మానవత్వం చాటుకోవాలన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా ఆటోలను రోడ్లకు ఒక పక్కగా పార్కింగ్ చేసుకోవడం... వంటి వాటి వల్ల ఆటో డ్రైవర్లకు ప్రజల్లో గౌరవం, నమ్మకం పెరుగుతుందన్నారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వల్ల కొంత ఆటో డ్రైవర్లకు ఇబ్బంది కలుగుతుందని భావించి వారికి రూ. 15వేలు ఆర్థిక సాయం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. వైసిపి హయంలో ఆటో డ్రైవర్లకు ఎడమ చేత్తో ఇచ్చారని, కుడిచేత్తో మరో రూపంలో లాగేసుకున్నారని తెలిపారు. పోలీస్ అధికారుల నుంచి ఇబ్బందులు ఎదురవ్వకుండా జాగ్రత్తలు తీసుకునే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల కష్టాన్ని గుర్తించి వారికి సాయం అందిస్తున్నట్టు తెలిపారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్, డీసీఎంఎస్ చైర్మన్ వడ్రానం హరిబాబు, హజ్ కమిటీ చైర్మన్ హసన్ బాషా, ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నవ మోహన్ కృష్ణ, వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వరరావు, జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, గుంటూరు కార్పొరేషన్ మేయర్ కోవెలమూడి రవీంద్రబాబు (నాని), జిఎంసి కమిషనర్ పులి శ్రీనివాసులు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లాలో 8884 మంది రూ 13.32 కోట్ల లబ్ది

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆటో డ్రైవర్లు ప్రతి రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు రోడ్ల మీదే జీవనం సాగించే కష్టజీవులని గర్భిణీలను, కష్టంలో

ఉన్న అభాగ్యులను అవసరమైతే ఉచితంగా గమ్యానికి చేర్చే సేవాపరులని జిల్లా కలెక్టర్ కతిక శుక్లా కొనియాడారు.శనివారం ప్రకాష్ నగర్ లోని టౌన్ హాల్ లో స్థానిక హాలులో ఆటో డ్రైవర్ల సేవలో పథకం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కతిక శుక్లా, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ప్రారంభించారు. జిల్లాలో మొత్తం 8,884 మంది ఆటో డ్రైవర్ల బ్యాంకు ఖాతాలకు ఒక్కొక్కరికి రూ 15 వేలు చొప్పున రూ 13,32 కోట్ల లబ్ధి చేకూరగా నరసరావుపేట నియోజకవర్గానికి 1577 మంది డ్రైవర్లకు రూ 2,36,55 కోట్ల మెగా చెక్కులను పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కష్ట జీవుల కోసం ప్రభుత్వం భోజన ఖర్చులు తగ్గించేందుకు అన్నా క్యాంటీన్ పథకంతో రూ 5 లకే భోజనం అందిస్తుందన్నారు. ప్రభుత్వం అందించిన రూ 15 వేలు వాహనాల రిపేర్లకు, బీమా సేవలకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు వ్యక్తిగత ఆరోగ్యం మీద శ్రద్ధ వహించాలన్నారు. డ్రైవర్లపై వారి కుటుంబం ఆధారపడి ఉందని గుర్తుంచుకో వాలన్నారు. కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సేవలో పథకంలో కేవలం నరసరావుపేటలో 1577 మందికి డ్రైవర్లకు రూ 2.36 కోట్లు నగదు జమ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంధాలయ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, ఆర్టీఓ సంజీవ్ కుమార్, ఆర్డీఓ కె. మధులత, బ్రేక్ ఇన్స్పెక్టర్ శివ నాగేశ్వరరావు,తహాశీల్దార్ వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

విరిగిన చేతికి శస్త్ర చికిత్సతో జీవం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

చికిత్స పొందిన వ్యక్తితో వైద్యులు, సూపరింటెండెంట్ డాక్టర్ రమణ ఎస్ఎస్వి

స్థానిక పెదపలకలూరు గ్రామానికి చెందిన మల్లికార్జున (24) యువకుడికి నాలుగు రోజుల క్రితం ఎడమ పై చేయి రన్నింగ్ మెషీన్‌లో పడి తీవ్రంగా గాయ పడ్డాడు. రేడియల్, అల్నార్ ఆర్టరీలు పూర్తిగా తెగిపోయాయి. ఈ రెండు ఆర్టరీలను ఎడమ కాలి నుండి తీసుకున్న గ్రేట్ సఫేనస్ వెయిన్ గ్రాఫ్ట్ సహాయంతో పునర్నిర్మాణం కోసం గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు చేసిన కృషి ఫలించింది. ఇది చాలా అరుదైన శస్త్రచికిత్స అని మల్లిఖార్జునకు ఉచితంగానే చేశామని డాక్టర్ హరికృష్ణమూర్తి, డాక్టర్ కుప్పుస్వామి, డాక్టర్ యోగి శనివారం మీడియాకు తెలిపారు. ప్రవేటు ఆస్పత్రిలో రూ. 5 నుంచి ఆరులక్షల వరకు ఖర్చు అవుతుందన్నారు. ఈ అత్యవసర సర్జరీ చేయడం కోసం అన్ని విధాల సహకరించిన సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్వీ రమణకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు వైద్య బృందం తెలియచేశారు. డాక్టర్ రమణ మాట్లాడుతూ ఇలాంటి అరుదైన చికిత్సకి మరియు ఎలాంటి సత్వరమైన ఎమర్జెన్సీ వైద్యానికి కూడాను ఎటువంటి ఆటంకం లేకుండా అన్ని ఏర్పాట్లు చేయడంలో ముందుంటామని వైద్యులందరూ కూడా ఏమీ ఆలోచించకుండా ఇలాంటి ఆపరేషన్లు ఇంకా మరిన్ని చేయాలని మరియు వింత క్లిష్టమైన ఆపరేషన్ విజయవంతంగా చేసినందుకు వైద్య బందాన్ని సూపర్డెంట్ డాక్టర్ ఎస్ ఎస్ వి రమణ అభినందించారు.

ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందిస్తాం

జిల్లా ఎస్పి వకుల్ జిందాల్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రజలకు మెరుగైన సేవలు అందివ్వడమే తమ లక్ష్యమనిజిల్లా ఎస్పి వకుల్ జిందాల్ తెలిపారు. తాడికొండ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పి వకుల్ జిందాల్ శనివారం ఆకస్మిక తనిఖీ చేసి, పలు అంశాల గురించి సమీక్ష నిర్వహించారు. పోలీస్ అధికారులకు పలు ఆదేశాలు, సూచనలు జారీ చేశారు. భౌగోళిక మ్యాప్ ఆధారంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలను, గ్రామాల వారీగా నేరాలు కేసుల వివరాలను గురించి ఆరా తీసి, క్షేత్ర స్థాయిలో ప్రతి గ్రామంలో పర్యటించి శాంతి భద్రతల సమస్యలను తెలుసుకుని, వాటిని సత్వరమే పరిష్కరించే విధంగా ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. పోలీస్ స్టేషన్, పరిసరాలను పరిశీలించి, నిర్వహణ మెరుగు పరచాలని, ఫిర్యాదు దారులకు పోలీస్ స్టేషన్లో అనువైన వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. పలు కేసుల్లో సీజ్ చేయబడిన వాహనాలను విడుదల చేయడానికి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ సిబ్బంది క్షేత్ర స్థాయిలో గ్రామాల్లో పర్యటించి శాంతి భద్రతల సమాచారాన్ని సేకరించి, ఏవైనా సమస్యలు ఉంటే పోలీస్ అధికారుల దష్టికి తీసుకువచ్చి, వెంటనే స్పందించి పరిష్కరించడానికి ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు. తాడికొండలో శిధిలావస్థలో ఉన్న పోలీస్ క్వార్టర్స్ ను పరిశీలించి, వాటికి సంబంధించి శాఖ పరంగా తీసుకోవలసిన చర్యల గురించి చర్చించి, పోలీస్ శాఖకు సంబంధించిన ఆస్తుల పరిరక్షణ కొరకు ప్రత్యేక చొరవ చూపాలని స్థానిక పోలీస్ అధికారులను ఆదేశించారు. డిఎస్పి మురళీకృష్ణ, సిఐలు వాసు, అలహరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ.
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్,
ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపీ - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహ ఆబ్లిగెంట్ (లు) : ఋణగ్రహీత : 1) మెస్సర్స్ విజయలక్ష్మి ట్రేడింగ్ కంపెనీ, మేనేజింగ్ పార్టనర్ : శ్రీ భీమవరపు సుబ్బారావు, ఎస్.నెం. 46/1ఎ1, పోతవరం గ్రామం - 534176, చిలకలూరిపేట మండలం, గుంటూరు జిల్లా. **2) మెస్సర్స్ శ్రీ ధనలక్ష్మి గ్రానైట్స్, మేనేజింగ్ పార్టనర్ : శ్రీమతి భీమవరపు ధనలక్ష్మి,** ఎస్.నెం. 46/1ఎ1, పోతవరం గ్రామం - 534176, చిలకలూరిపేట మండలం, గుంటూరు జిల్లా. **3) శ్రీ భీమవరపు సుబ్బారావు,** హెచ్.నెం. 2-404, సాంబశివ నగర్, చిలకలూరిపేట - 522616, గుంటూరు జిల్లా. **4) మిస్ భీమవరపు సుమతి,** తండ్రి : శ్రీ భీమవరపు సుబ్బారావు, హెచ్.నెం. 2-404, సాంబశివ నగర్, చిలకలూరిపేట - 522616, గుంటూరు జిల్లా. **హామీదారులు : 1) శ్రీమతి భీమవరపు ధనలక్ష్మి,** భర్త : శ్రీ భీమవరపు సుబ్బారావు, హెచ్.నెం. 2-404, సాంబశివ నగర్, చిలకలూరిపేట -522616, గుంటూరు జిల్లా. **2) శ్రీమతి భీమవరపు వెంకాయమ్మ,** భర్త : శ్రీ సాంబయ్య, డి.నెం. 5-47, అరికట్లవారిపాలెం, జానకవరం, పంగులూరు - 523261, ప్రకాశం జిల్లా.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి మెస్సర్స్ విజయలక్ష్మి ట్రేడింగ్ కంపెనీ కి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 07-05-2021** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 19-02-2025** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 07-05-2021** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

షెడ్యూల్ ఆస్తుల వివరాలు

తనఖాపెట్టబడిన ఆస్తి వివరాలు ఇక్కడ ఇవ్వబడ్డాయి :

ఆస్తి నెం. 1 : ఐటమ్ నెం.1 : శ్రీ భీమవరపు సుబ్బారావు, తండ్రి : శ్రీ సాంబయ్య గారి పేరిట నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా పరిధి, చిలకలూరిపేట సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, గణపవరం గ్రామం సర్వే నెం. 543/ఎ వద్ద ఎకరా 0.61 సెంట్లు విస్తీర్ణంలోని వ్యవసాయేతర భూమి. (రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 4191/2014, తేది : 28/07/2014) **హద్దులు : తూర్పు :** డొంక, **దక్షిణం :** శ్రీమతి గాలి నిర్మల గారికి చెందిన ఆస్తి, **పడమర :** 2వ ఐటమ్ కి చెందిన భూమి, **ఉత్తరం :** తులం అచ్చయ్య మరియు ఇతరులకు చెందిన భూమి.

ఐటమ్ నెం. 2 : శ్రీ భీమవరపు సుబ్బారావు, తండ్రి : శ్రీ సాంబయ్య గారి పేరిట నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా పరిధి, చిలకలూరిపేట సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, గణపవరం గ్రామం సర్వే నెం. 543/ఎ వద్ద ఎకరా 0.74 సెంట్లు విస్తీర్ణంలోని వ్యవసాయేతర భూమి. (రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 4191/2014, తేది : 28/07/2014) **హద్దులు : తూర్పు :** తులం సత్యనారాయణగారి భూమి, **దక్షిణం :** శ్రీమతి గాలి నిర్మల గారికి చెందిన ఆస్తి, **పడమర :** ధనలక్ష్మి కంపెనీకి చెందిన భూమి, **ఉత్తరం :** అనిశెట్టి సుబ్బారావు గారి ఆస్తి మరియు ఇతరులకి చెందిన భూమి. **మరలా తూర్పు :** తులం అచ్చయ్య గారి భూమి.

ఆస్తి నెం. 2 : ఐటమ్ నెం.1 : మెస్సర్స్ శ్రీ ధనలక్ష్మి గ్రానైట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్ : శ్రీమతి భీమవరపు ధనలక్ష్మి గారి పేరిట చిలకలూరిపేట మండలం, పోతవరం గ్రామం, సర్వే నెం. 46/1ఎ1 వద్ద ఎకరా 1.00 సెంట్ల విస్తీర్ణంలోని ఫ్యాక్టరీ భూమి అందలి ఫ్యాక్టరీ షెడ్, గోడౌన్. (రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 7049/2014, తేది : 10/11/2014) **హద్దులు : తూర్పు :** చంద్ర ఆదినారాయణ గారి భూమి, **దక్షిణం :** మాలెంపాటి ఆదినారాయణ గారి భూమి, **పడమర :** పొలిమేర రోడ్డు, **ఉత్తరం :** మెస్సర్స్ విజయలక్ష్మి ట్రేడింగ్ కంపెనీకి చెందిన ఆస్తి.

ఐటమ్ నెం. 2 : మెస్సర్స్ విజయలక్ష్మి ట్రేడింగ్ కంపెనీ, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్ : శ్రీ భీమవరపు సుబ్బారావు గారి పేరిట చిలకలూరిపేట మండలం, పోతవరం గ్రామం, సర్వే నెం. 46/1ఎ1 వద్ద ఎకరా 2.09 సెంట్ల విస్తీర్ణంలోని ఫ్యాక్టరీ భూమి అందలి ఫ్యాక్టరీ షెడ్, గోడౌన్. (రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 7050/2014, తేది : 10/11/2014) **హద్దులు : తూర్పు :** చంద్ర ఆదినారాయణ గారి భూమి, **దక్షిణం :** మెస్సర్స్ ధనలక్ష్మి గ్రానైట్స్‌కి చెందిన ఆస్తి, **పడమర :** పొలిమేర రోడ్డు, **ఉత్తరం :** చంద్ర రామకోటయ్య మరియు జె. రామలింగయ్య గార్లకి చెందిన ఆస్తి.

తేది : 29-09-2025
ప్రదేశం : విజయవాడ

చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ.
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్,
ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపీ - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహ ఆబ్లిగెంట్ (లు) :1) మెస్సర్స్ వంశధార కాటన్ ఇండస్ట్రీస్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్ : శ్రీ సొంఠినేని వెంకటేశ్వరరావు, జానపాడు రోడ్డు, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి - 522413. **2) శ్రీ సొంఠినేని వెంకటేశ్వరరావు** (మేనేజింగ్ పార్టనర్ & హామీదారు), తండ్రి : పేరయ్య, డి.నెం. 7-213/ఎ, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి- 522413. **3) శ్రీ చింతలపూడి పూర్ణచంద్రరావు** (పార్టనర్ & హామీదారు), తండ్రి : పేరయ్య, డి.నెం. 7-294, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి- 522413. **4) శ్రీ సొంఠినేని నవీన్ చౌదరి** (పార్టనర్ & హామీదారు), తండ్రి : వెంకటేశ్వరరావు, డి.నెం. 7-213/ఎ, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి- 522413. **5) శ్రీమతి శొంఠినేని లక్ష్మి** (పార్టనర్ & హామీదారు) భర్త : వెంకటేశ్వరరావు, డి.నెం. 7-213/ఎ, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి- 522413. **6) శ్రీమతి గుడె రాజేశ్వరి** (పార్టనర్ & హామీదారు), భర్త : సాంబశివరావు, డి.నెం. 7-294, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి - 522413. **7) శ్రీ యార్లగడ్డ అనిల్ కుమార్** (పార్టనర్ & హామీదారు), తండ్రి : దశరధరామయ్య, డి.నెం. 7-294, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి- 522413. **8) శ్రీమతి చింతలపూడి మంగమ్మ** (పార్టనర్ & హామీదారు) భర్త : పూర్ణచంద్రరావు, డి.నెం. 7-294, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి- 522413.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి మెస్సర్స్ వంశధార కాటన్ ఇండస్ట్రీస్ కి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 02-03-2020** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 10-06-2020** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 02-03-2020** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

షెడ్యూల్ ఆస్తి

తనఖాపెట్టబడిన ఆస్తి వివరాలు ఇక్కడ ఇవ్వబడ్డాయి :

ఆస్తి నెం. 1 : శ్రీ శొంఠినేని వెంకటేశ్వరరావు, తండ్రి : పేరయ్య మరియు శ్రీ చింతలపూడి పూర్ణచంద్రరావు, తండ్రి : పేరయ్య గార్ల పేరిట పిడుగురాళ్ళ, అశ్విని థియేటర్ దగ్గర, పిడుగురాళ్ళ రెవిన్యూ గ్రామం, సర్వే నెం. 520/బి1 వద్ద 1544.28 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. (సేల్ డీడ్ నెం. 542/2008) **మొత్తం ఆస్తికి హద్దులు : ఐటమ్ నెం. 1 : 1344.72 చ॥గ॥ల స్థలమునకు హద్దులు : తూర్పు :** క్రోసూరు వెంకట సుబ్బారావు గారి ఇంటి ఆస్తి- 117.6 అ॥, **దక్షిణం :** 103 అ॥ బజారు, **పడమర :** 2వ మరియు 3వ ఐటమ్ కి చెందిన ఆస్తులు, **ఉత్తరం :** 103 అ॥ బెల్లంకొండ డొంక. **ఐటమ్ నెం. 2 : 190.22 చ॥గ॥ల స్థలమునకు హద్దులు : తూర్పు :** ఐటమ్ నెం. 1కి చెందిన 107 అ॥ ఆస్తి, **దక్షిణం :** 16 అ॥ బజారు, **పడమర :** 107 అ॥ బజారు, **ఉత్తరం :** ఐటమ్ నెం. 3కి చెందిన 16 అ॥ ఆస్తి. **ఐటమ్ నెం. 3 : 9.33 చ॥గ॥ల ఖాళీ స్థలమునకు హద్దులు : తూర్పు :** ఐటమ్ నెం. 1కి చెందిన 10.6 అ॥ ఆస్తి, **దక్షిణం :** ఐటమ్ నెం. 2కి చెందిన 16 అ॥ ఆస్తి, **పడమర :** హద్దులు లేవు. **ఉత్తరం :** 18 అ॥ బెల్లంకొండ డొంక

ఆస్తి నెం. 2 : శ్రీ శొంఠినేని వెంకటేశ్వరరావు, తండ్రి : పేరయ్య మరియు శ్రీ చింతలపూడి పూర్ణచంద్రరావు, తండ్రి : పేరయ్య గార్ల పేరిట పిడుగురాళ్ళ, గంగ మహల్ ఏరియా, పిడుగురాళ్ళ రెవిన్యూ గ్రామం, సర్వే నెం. 416/ఎ వద్ద 253.50 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. (సేల్ డీడ్ నెం. 3083/2012) **మొత్తం ఆస్తికి హద్దులు : తూర్పు :** మున్సిపల్ బజారు, **దక్షిణం :** బెల్లంకొండ రమణమ్మ గారి ఇంటి ఆస్తి, **పడమర :** గంగ మహల్ ఆస్తి, **ఉత్తరం :** గవర్నమెంట్ బజారు.

తేది : 30-09-2025
ప్రదేశం : విజయవాడ

చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

భూముల రీ సర్వే ప్రారంభం : తహాశీల్దార్

ప్రజాశక్తి - మేడికొండూరు

రైతులు రీ-సర్వేలో పాల్గొని తమ పొలాల విస్తీర్ణ సమస్యలకు పరిష్కారం పొందాలని, రీసర్వేలోరి గ్రౌండ్ ట్రూతింగ్ ప్రారంభమైనందని తహాశీల్దార్ జి. రాఘవరావు తెలిపారు. హక్కుదారులు పొలము హద్దులు చూపాలని కోరారు. మండల కేంద్రమైన మేడికొండూరు తహాశీల్దార్ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పేరేచర్లలో శనివారం నుంచి చేపట్టిన రీసర్వే కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొంటున్నారని తెలిపారు. విస్తీర్ణ కొలతలను వ్యత్యాసాలు ఉన్నట్లయితే రైతులు సర్వే అధికారులకు తమ సమస్యను తెలిపి మరోమారు తమ పొలాన్ని సర్వే చేసుకోవాలన్నారు. సుదీర్ఘకాలంగా, హద్దులకు సంబంధించిన సమస్యలకు సర్వేలో వేగంగా పరిష్కారం ఉంటుందని చెప్పారు. గ్రామంలోని రైతులు అందరూ సరిహద్దు రైతులకు, పయకార రైతులకు తెలియజేయాలనీ, పేరేచర్లలో జరుగుతున్న సర్వే కార్యక్రమంలో రైతులు తప్పక పాల్గొనాలని తెలిపారు. భూముల రీ -సర్వే -గ్రౌండ్ ట్రూ తింగ్ పక్రియను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

డివైడర్ పైకి దూసుకొచ్చిన లారీ

తృటిలో తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి - ఫిరంగిపురం

మండల కేంద్రమైన ఫిరంగిపురం గ్రామపంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉన్న డివైడర్ పైకి శనివారం తెల్లవారుజామున 3:00 సమయంలో లారీ దూసుకు వెళ్ళింది. సిమెంటు లోడుతో లారీ మాచర్ల నుండి మంగళగిరికి వెళ్తోంది. ఫిరంగిపురం వద్దకు రాగానే ప్రమాదం చోటు చేసుకుంది. లారీ డ్రైవర్ శ్రీనివాసరావు నిద్రమత్తు ప్రమాదానికి కారణమని భావిస్తున్నారు. ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో లారీ ముందు భాగం పూర్తిగా దెబ్బ తిన్నది. ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు.

నివాళి అర్పిస్తున్న డైమండ్ బాబు, తదితరులు

వినుకొండ సుభానికి పితృవియోగం

ప్రజాశక్తి - ఫిరంగిపురం

వినుకొండ సుభాని తండ్రి, బేతపూడి గ్రామ వైసీపీ నాయకుడు షేక్ ఖాదర్‌వలీ (70) కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. శనివారం పరిస్థితి విషమించడంతో మృతి చెందారు. తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త వనమా బాల వజ్రబాబు, డైమండ్‌బాబు ఖాదర్‌వలీ మృత దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో ఫిరంగిపురం వైసిపి మండల ప్రెసిడెంట్ మార్పుల శివరామిరెడ్డి చేకూరి రామ్మోహన్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

మాట్లాడుతున్న వై.వి.కృష్ణవేణి

జీఎస్టీపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - పొన్నూరు

చేనేత సహకార సంఘం వారి ఆధ్వర్యంలో నిడుబ్రోలులో జీఎస్టీ 2.0పై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో ప్రజలకు, విక్రేతలకు సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ గురించి వివరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేనేత, జౌళి శాఖ అభివృద్ధి అధికారులు జే. రాజవర్ధన్ బి.శ్రీధర్‌బాబు అసిస్టెంట్ కమిషనర్ (వాణిజ్య పన్నులు) వై.వి.కృష్ణవేణి, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ (వాణిజ్య పన్నులు) ఎల్. రాధికా, ఎంపీడీవో గుమ్మ చంద్ర శేఖర్‌రావు, ఇతర అధికారులు హాజరై వ్యాపారులు, వినియోగదారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. జీఎస్టీ 2.0 కొత్త లక్ష్యాలు, ప్రజలకు లభించే ప్రయోజనాలు, సూపర్ జీఎస్టీ ద్వారా వ్యాపారదారులకు కలుగబోయే లాభాలు గురించి సమగ్రంగా వివరించారు. సూపర్ సేవింగ్స్ ద్వారా వినియోగదారులకు లభించే తగ్గింపు ధరలు, అర్థవంతమైన కొనుగోలు విధానాల గురించి సూచనలు ఇచ్చారు. కార్యక్రమానికి వ్యాపారులు, స్థానిక ప్రజలు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జిఎస్‌టికి సంబంధించి పోస్టర్లు ఆవిష్కరిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సభలు నిర్వహించి ప్రజలకు తెలియజశారు. ఈ మేరకు శనివారం స్థానిక ఆప్కో షోరూమ్ వద్ద నిర్వహించిన సభలో హ్యాండ్లూమ్ అసిస్టెంట్ డైరెక్టర్ ఏడివో రాఘవరావు, కమర్షియల్ టాక్స్ అసిస్టెంట్ డైరెక్టర్ బాషా, ఫణిదం చేనేత సహకార సంఘం అధ్యక్షులు కట్టా శివదుర్గరావు పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం యారన్‌పై ఉన్న 5 శాతం ఉన్న జీఎస్టీని ఏమాత్రం తగ్గించడం లేదని రంగులపై, కెమికల్స్‌పై ఉన్న 18శాతం జీఎస్టీని 5శాతానికి తగ్గించిందని అన్నారు. వినిమయ సరుకులపై 96శాతం జీఎస్టీని తగ్గించిందని అన్నారు. గతంలో 5శాతం, 12శాతం, 18శాతం,21శాతం స్లాబ్ ఉండేదని దానిని 5శాతం, 18శాతం స్లాబ్‌గా తగ్గించిందని అన్నారు. తగ్గిన జిఎస్‌టిని ప్రజలందరికీ వివరంగా తెలియ జేయాలని సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభలో చేనేత కార్మికులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మహిళపై శునకాల దాడి

ప్రజాశక్తి - మంగళగిరి

కుక్క కరవడంతో మహిళ చేతికి అయిన గాయం

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో శునకాలు బెంబేలెత్తిస్తున్నాయి. వీధుల్లో తిరగాలంటేనే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. శనివారం కొత్తపేట 2వ వార్డు లో కంటే వెంకట నాగలక్ష్మి అనే మహిళ ఆఫీస్‌కు వెళుతుండగా, శునకాలు వెంటాడి దాడి చేశాయి. ఈ దాడిలో చేతికి గాయమైంది. సమస్య ను పరిష్కరించాలంటూ ఇప్ప టికే స్థానిక అధికారుల దష్టికి తీసుకు వెళ్లినప్పటికీ పట్టించుకోవడం లేదని బాధితురాలి భర్త కంటే విజయ్‌వాపోయారు. వివిధ పనులపై తిరగాలన్నా, చిన్నపిల్లలు ఆడుకోవాలన్నా, భయపడే పరిస్థితి ఎదురవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పగలు, రాత్రి తేడా లేకుండా శునకాలు ప్రజలపై దాడి చేస్తున్నాయి. రోజు కుక్క కాటుకు గురై వ్యాక్సిన్ కోసం సుమారు పది మంది మంగళగిరి ప్రభుత్వ వైద్యశాలకు వస్తున్నారని వైద్యులు చెబుతున్నారు. యాంటీ బర్త్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేసినప్పటికీ శునకాల బెడదను నియంత్రించేందుకు మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ అధికారులు కాజ గ్రామంలో యాంటీ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఇప్పటికైనా అధికారులు శునకాల సమస్య అదుపు చేసి, వాటి బెడద నుంచి రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

IN THE COURT OF THE HON'BLE IV ADDL CIVIL JUDGE (JUNIOR DIVISION), AT: GUNTUR
O.S. NO. 299 OF 2024

Between:
Union Bank of India, Brodipet Branch,
Rep. by it's Branch Manager .....Plaintiff
AND

1). **Indiramma Mahila Podupu Sangham,** Rep. by it's President Devarakonda Lavanya, W/o. Rosaiah & Secretary Pinapati Indira, W/o.Ratna Kumar, R/o. Door No.4-16-64, 7/7 Lane, Brodipet, Gunturu-522002.
2) **Devarakonda Lavanya,** W/o. Rosaiah, R/o. Door No.4-16-64, 7/7 Lane, Brodipet, Guntur-522002.
3). **Pinapati Indira,** W/o. Ratna Kumar, R/o. Door No.5-66-61, 3/11 Lane, Brodipet, Guntur-522002.
4). **Kukkamalla Roja,** W/o. Sunil, R/o. Door No.2-12-5, 5/8 Lane, Brodipet, Guntur, Guntur District -522002.
5). **Konduru Lakshmi,** W/o. Kotaiah, R/o. Door No.2-67-6, 6/7 Lane, Brodipet, Guntur, Guntur District -522002.
6). **Srungarapati Mary,** W/o. Subba Rao, R/o. Door No.3-10-5, 3/5 Lane, Brodipet, Guntur, Guntur District -522002.
7). **Kanapala Soujanya,** W/o. Ramesh, R/o. Door No.3-12-3, 3/3 Lane, Brodipet, Guntur, Guntur District -522002.
8). **Kakarlamudi Margaret,** W/o. Yakobu, R/o. Door No.2-2-7, 7/2 Lane, Brodipet, Guntur, Guntur District-522002.
9). **Devarapalli Vijayamma** W/o. Ankamma Rao, R/o. Door No. 2-10-5, 5/1 Lane, Brodipet, Guntur, Guntur District -522002.
10). **Konduru Prasanna,** W/o. Suresh, R/o. Door No.2-10-1, 5/2 Lane, Brodipet, Guntur, Guntur District-522002.
11). **Kanapala Basavamma,** W/o. Paul, R/o. Door No.2-7-7, 7/5 Lane, Brodipet, Guntur, Guntur District -522002. **..... Defendants**

పై నెంబరు దావాను వాది, బ్యాంకునకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా, సదరు దావాలో ప్రతివాదులు అయిన మీకు పైన తెలిపిన కోర్టు వారి నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని కోర్టు వారు **ది.22.10.2025** తేదీనకు వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజున ఉదయం **10.30 ని.లకు** పైన తెలిపిన కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ తరపున లాయరు గారి ద్వారా గానీ హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకొనగలరు. లేనిచో పైనతెలిపిన కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షముగా విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది.22.10.2025
యూనియన్ బ్యాంక్ అఫ్ ఇండియా, బ్రాడిపేట బ్రాంచి, గుంటూరు వారి తరపున ఈమని నాగేంద్ర ప్రసాద్, అడ్వకేట్, ఏ.టి. అగ్రహారం, గుంటూరు.
ఫోన్: 9490542445, 7981901988.

IN THE COURT OF THE HON'BLE IV ADDL CIVIL JUDGE (JUNIOR DIVISION), AT: GUNTUR
O.S. NO. 571 OF 2024

Between:
Union Bank of India, Brodipet Branch,
Rep. by it's Branch Manager .....Plaintiff
AND

1). **Tulasi Mahila Swayam Sahayaka Sangham,** Rep. by it's President Poosarla Bujjamma, W/o. Venkata Ramana & Secretary Talluri Rajeswari, W/o.Subba Rao, R/o. Door No. 5-65-3/A1, Brodipeta, Guntur, Guntur Dt-522001.
2) **Poosarla Bujjamma,** W/o. Venkata Ramana, Aged about 58 Years, R/o. Door No. 5-65-3/A1, Brodipeta, Guntur, Guntur Dt-522001.
3). **Talluri Rajeswari,** W/o.Subba Rao, Aged about 58 Years, R/o. Door No.5-64-22, 2/21 Lane, Brodipet, Guntur-522001.
4). **Komminei Vedavathi,** W/o. Srinivasa Rao, Aged about 47 Years, R/o. Door No.5-16-55, 2/21th Lane, Brodipet, Guntur, Guntur District -522001.
5). **Jestati Maha Lakshmi,** W/o. Narasimha Rao, Aged about 31 Years, R/o. Door No.2-63-61, 2/21th Lane, Brodipet, Guntur, Guntur District-522001.
6). **Pachala Priskilla,** W/o. Sri Ramulu, Aged about 59 Years, R/o. Door No.5-33-61, 2/21 Lane, Brodipet, Guntur, Guntur District -522001.
7). **Garnepudi Malathi,** W/o. Mark, Aged about 41 Years, R/o. Door No.5-13-65, 2/21 Lane, Brodipet, Guntur, Guntur District-522004.
8). **Pachala Dhana Lakshmi** W/o. Sundara Rao, Aged about 33 Years, R/o. Door No.5-66-11, 2/21 Lane, Brodipet, Guntur, Guntur District-522001.
9). **Veerapaneni Sri Devi** W/o.Sivarama Krishna Prasad, Aged about 40 Years, R/o. Door No. 2-66-20, 6/1 Lane, Brodipet, Guntur, Guntur District-522001.
10). **Korabandi Velangini** W/o. Mariyadasu, Aged about 37 Years, R/o. Door No.6-64-22, 5/2 Lane, Brodipet, Guntur, Guntur District -522001.
11). **Mamillapalli Aruna,** W/o. Baji, Aged about 50 Years, R/o. Door No.5-61-25, 6/2th Lane, Brodipet, Guntur, Guntur District -522001. **..... Defendants**

పై నెంబరు దావాను వాది, బ్యాంకునకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా, సదరు దావాలో ప్రతివాదులు అయిన మీకు పైన తెలిపిన కోర్టు వారి నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని కోర్టు వారు **ది.08.10.2025** తేదీనకు వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజున ఉదయం **10.30 ని.లకు** పైన తెలిపిన కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ తరపున లాయరు గారి ద్వారా గానీ హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకొనగలరు. లేనిచో పైనతెలిపిన కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షముగా విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది.08.10.2025
యూనియన్ బ్యాంక్ అఫ్ ఇండియా, బ్రాడిపేట బ్రాంచి, గుంటూరు వారి తరపున ఈమని నాగేంద్ర ప్రసాద్, అడ్వకేట్, ఏ.టి. అగ్రహారం, గుంటూరు.
ఫోన్: 9490542445, 7981901988.

IN THE COURT OF THE HON'BLE SPECIAL JUDICIAL FIRST CLASS MAGISTRATE FOR EXISE CUM ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION), AT: GUNTUR
O.S. NO. 513 OF 2024

Between:
Union Bank of India, Brodipet Branch,
Rep. by it's Branch Manager .....Plaintiff
AND

1). **Sharun Mahila Swayam Sahayaka Sangham,** Rep. by it's President Pachala Marthamma, W/o. Daniyelu & Secretary Koritepadu Mounika, D/o.Siva, R/o. Door No.8- 8-165, Arundhati Nagar, 1st Lane, Amaravathi Road, Guntur, Guntur Dt-522002.
2) **Pachala Marthamma,** W/o. Daniyelu, Aged about 41 Years, R/o. Door No.8-8-165, Arundhati Nagar, 1st Lane, Amaravathi Road, Guntur, Guntur Dt-522002.
3). **Koritepadu Mounika,** D/o. Siva, Aged about 33 Years, R/o. Door No.3-63-61, 2/21 Lane, Brodipet, Guntur-522001.
4). **Pachala Suneeta,** W/o. Yesubabu, Aged about 43 Years, R/o. Door No.5-65-52, 2/21 Lane, Brodipet, Guntur, Guntur District -522001.
5). **Yeddula Parimala,** W/o. Lokesh, Aged about 43 Years, R/o. Door No.3-66-11, 2/21 Lane, Brodipet, Guntur, Guntur District -522001.
6). **Sanka Padmavathi** W/o. Seshagiri Rao, Aged about 46 Years, R/o. Door No.1-60-52, 5/6 Lane, Brodipet, Guntur, Guntur District -522001.
7). **Peddi Siva Kumari,** W/o. Siva Reddy, Aged about 48 Years, R/o. Door No.2-64-45, 1/20 Lane, Brodipet, Guntur, Guntur District -522004.
8). **Pachala Santa Kumari,** W/o. Venkata Kiran, Aged about 38 Years, R/o. Door No.3-28-29, 2/21 Lane, Brodipet, Guntur, Guntur District -522001.
9). **Koppavarapu Rattamma,** W/o. Venkateswarlu, Aged about 39 Years, R/o. Door No.5-13-55, 2/21 Lane, Brodipet, Guntur, Guntur District -522001.
10). **Pulla Ribka,** W/o. Kumar Raju, Aged about 41 Years, R/o. Door No.4-54-25, 1/20 Lane, Brodipet, Guntur, Guntur District -522001.
11). **Korabandi Rama Devi,** W/o. Sundara Raju, Aged about 42 Years, R/o. Door No.6-64-01, 2/6th Lane, Brodipet, Guntur, Guntur District -522001. **...Defendants**

పై నెంబరు దావాను వాది, బ్యాంకునకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా, సదరు దావాలో ప్రతివాదులు అయిన మీకు పైన తెలిపిన కోర్టు వారి నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని కోర్టు వారు **ది.24.10.2025** తేదీనకు వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజున ఉదయం **10.30 ని.లకు** పైన తెలిపిన కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ తరపున లాయరు గారి ద్వారా గానీ హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకొనగలరు. లేనిచో పైనతెలిపిన కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షముగా విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది.24.10.2025
యూనియన్ బ్యాంక్ అఫ్ ఇండియా, బ్రాడిపేట బ్రాంచి, గుంటూరు వారి తరపున ఈమని నాగేంద్ర ప్రసాద్, అడ్వకేట్, ఏ.టి. అగ్రహారం, గుంటూరు.
ఫోన్: 9490542445, 7981901988.

IN THE COURT OF THE HON'BLE III ADDL CIVIL JUDGE (JUNIOR DIVISION), AT: GUNTUR
O.S. NO. 522 OF 2024

Between:
Union Bank of India, Brodipet Branch,
Rep. by it's Branch Manager .....Plaintiff
AND

1). **Parvathi Mahila Swayam Sahayaka Sangham,** Rep. by it's President Pothabatini Rajya Lakshmi, W/o. Narasimha Rao & Secretary, Garlapati Lakshmi Devi, W/o. Srinivasarao, R/o. Door No.24-27-2, 7/4 Lane, Brodipet, Guntur-522002.
2) **Pothabatini Rajya Lakshmi,** W/o. Narasimha Rao, Aged about 37 years, R/o. Door No. 2-26-90, 9/2 Lane, Brodipet, Guntur-522002.
3). **Garlapati Lakshmi Devi,** W/o. Srinivasarao, Aged about 35 years, R/o. Door No.5-26-60, 9/2 Lane, Brodipet, Guntur, Guntur District -522002.
4). **Pallapati Mariya Kumari,** W/o. Rajayelu, Aged about 39 years, R/o. Door No.2-17-1, 7/7 Lane, Brodipet, Guntur, Guntur District -522002.
5). **Kuchipudi Annamma,** W/o. Veeraiah, Aged about 45 years, R/o. Door No.2-60, 5/6 Lane, Brodipet, Guntur, Guntur District -522002.
6). **Matlapudi Jyothi,** W/o. Yesuratnam, Aged about 38 years, R/o. Door No.2-33-3, 3/5 Lane, Brodipet, Guntur, Guntur District -522002.
7). **Kuchipudi Nagamani,** W/o. Kishore Babu, Aged about 36 years, R/o. Door No.5-2-11, 5/12 Lane, Brodipet, Guntur, Guntur District -522002.
8). **Kuchipudi Bujji,** W/o. Devadasu, Aged about 43 years, R/o. Door No.2-96-9, 9/2 Lane, Brodipet, Guntur, Guntur District -522002.
9). **Sripathi Sukha Veni,** W/o. Prabhakara Rao, Aged about 35 years, R/o. Door No.2-47-4, 7/4 Lane, Brodipet, Guntur, Guntur District -522002.
10). **Kuchipudi Sandhya,** W/o. Ramesh Babu, Aged about 34 years, R/o. Door No.2-61-6, 6/9 Lane, Brodipet, Guntur, Guntur District -522002.
11). **Kota Muthyalamma @Bhavana,** W/o. Sambasiva Rao @Peturu, Aged about 34 years, R/o. Door No.5-67-6, 6/7 Lane, Brodipet, Guntur, Guntur District-522002. **..... Defendants**

పై నెంబరు దావాను వాది, బ్యాంకునకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాదులు అయిన మీకు పైన తెలిపిన కోర్టు వారి నుండి దావా సమనులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమనులు ఈ మీద ప్రకటన ద్వారా తెలియజేయమని కోర్టు వారు **ది.13.10.2025** తేదీనకు వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజున ఉదయం **10.30 ని.లకు** పైన తెలిపిన కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ తరపున లాయరు గారి ద్వారా గానీ హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకొనగలరు. లేనిచో పైనతెలిపిని కోర్టు వారిచే చట్టప్రకారం మీ పరోక్షముగా విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది.13.10.2025
యూనియన్ బ్యాంక్ అఫ్ ఇండియా, బ్రాడిపేట బ్రాంచి, గుంటూరు వారి తరపున ఈమని నాగేంద్ర ప్రసాద్, అడ్వకేట్, ఏ.టి. అగ్రహారం, గుంటూరు.
ఫోన్: 9490542445, 7981001988.

6న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర బహుమతుల ప్రధానోత్సవం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ కతికా శుక్లా అధికారులను ఆదేశించారు. ఈనెల 6వ తేదీన నిర్వహించే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర బహుమతుల ప్రధానోత్సవం ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నరసరావుపేట పట్టణం ప్రకాష్‌నగర్‌లోని టౌన్ హాలులో నిర్వహించే ఈ కార్యక్రమంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అధికారులు సమన్వయంతో సజావుగా నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. వేదిక అలంకరణ, సీటింగ్ ఏర్పాట్లు పక్కాగా ఉండాలన్నారు. బహుమతి గ్రహీతతో పాటు ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలన్నారు. ప్రభుత్వఅధికారులు, సిబ్బందిని భాగస్వామ్యం చేయాలన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న దళిత నాయకులు

అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన

ప్రజాశక్తి - అమరావతి

చిత్తూరు జిల్లా వెదురుకుప్ప మండలం వెదురుపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తు తెలిన దుండగులు పెట్రోల్ పోసి దగ్ధం చేయడాన్ని ఖండిస్తూ అమరావతిలో కులవ్యక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పాలాభిషేకం చేసి పూలమాల వేశారు. ప్రజాసంఘాల నాయకుడు బి.సూరిబాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని దుర్మార్గులు దగ్ధం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామనీ, మహనీయ నాయకుల విగ్రహాలకి రాష్ట్ర ప్రభుత్వం రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. దళిత ప్రజాసంఘాల నాయకులు తోకల సూరిబాబు, దారా ప్రసాదు, వెంకటేశ్వరరాజు, మహెూదీన్, వలి గుడిసె కిరణ్ కుమార్, సురేష్ రాయప్ప దేవరాజ, వినోద్, రామకృష్ణ, సుబ్బారావు పాల్గొని ప్రసంగించారు.

జయంతి వేడుకల్లో కెసిపి సిమెంట్ ఫ్యాక్టరీ ఉద్యోగులు

ముక్త్యాల రాజా108వ జయంతి వేడుకలు

ప్రజాశక్తి - విపి సౌత్

రాజా వాసిరెడ్డి గోపాలకృష్ణ మహేశ్వరప్రసాద్ ముక్త్యాల రాజా 108వ జయంతి వేడుకలు శనివారం కెసిపి సిమెంట్ ఫ్యాక్టరీ ఉద్యోగులు నిర్వహించారు. నాగార్జున సాగర్ విజయపురిసౌత్ లోని నెలకొల్పిన విగ్రహానికి కెసిపి జనరల్ మేనేజర్ వి. వెంకటరమణ, సహ ఉద్యోగులు పూలమాలలు వేసి నీరాజనాలు అర్పించారు. జనరల్ మేనేజర్ వెంకటరమణ మాట్లాడుతూ రాజా జగ్గయ్యపేట తాలూకా ముత్యాల గ్రామంలో జన్మించారు. నాగార్జున సాగర్ ఇక్కడ నిర్మించటానికి మూల పురుషుడని రాజా అనీ, ఆయన కృషి ప్రధామని తెలిపారు. గుంటూరు, ప్రకాశం, నల్గొండ, ఖమ్మం, జిల్లాల ప్రజలు సాగర్ జలాలతో, బంగారు పంటలు పండించుకుని సుఖ సంతోషాలతో ఉన్నారన్నారు. అన్ని డిపార్టుమెంట్ల హెచ్‌ఓడీలు, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

డబుల్ రోడ్డు పనులు చేపట్టండి : సిపిఎం

ప్రజాశక్తి - అమరావతి

ప్రజలు రాకపోకలకే సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వానికి ఉన్నదని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి. రవిబాబు అన్నారు. అమరావతిలో తల్లం బ్రహ్మయ్య స్మారక భవనంలో సిపిఎం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పుణ్యక్షేత్రమైన అమరావతికి దేశ, విదేశాల నుంచి వస్తుంటారని, రాజధాని దగ్గరగా ఉన్నందున అధికారులూ వస్తుంటారనీ వర్షాకాలం వచ్చిందంటే వాగులు పొరలి ఐదారు రోజులపాటు మద్దూరు వాగు రాకపోకలకే నిలిపేస్తుందన్నారు. గత ప్రభుత్వం కొత్త బ్రిడ్జి ఎమ్మెల్యే శంకర్రావు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించగా ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం వచ్చాక బ్రిడ్జి పనులు పున ప్రారంభం చేయకపోవడంతో అమరావతికి రావాలంటే ఆటో వాళ్లకి అత్యధికంగా రేట్లు చెల్లించాల్సిన వస్తోందన్నారు. అమరావతి బెల్లంకొండ డబల్‌రోడ్డును అప్పటి శాసనసభ్యులు నంబూరు శంకర్రావు రూ.149 కోట్లతో డబల్ రోడ్డు నిర్మాణాలు చేపట్టినా ఎన్నికల్లో ప్రభుత్వాలు మారాయన్నారు. రోడ్డు పనులు చేపట్టడంలో స్థానిక శాసనసభ్యులు భాష్యంప్రవీణ్ వైఫల్యం చెందారని అన్నారు. అమరావతి నుండి క్రోసూరు, బెల్లంకొండ నుండి పిడుగురాళ్ల వెళ్లాలంటే వాహనదారులు అనేక ప్రయాసలకు గురి కావల్సిన పరిస్థితి నెలకొంటోందన్నారు. ఇప్పటికైనా యుద్ధ ప్రాతిపదికంగా పనులు ప్రారంభించి ప్రజలకి

మాట్లాడుతున్న రవిబాబు, తదితరులు

సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వానికి ఉందని రవిబాబు అన్నారు. అమరావతి సిపిఎం కార్యదర్శి బి.సూరిబాబు మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్ ఖాళీ ప్రదేశంలో మూడేళ్లుగా ముళ్ళకంప తొలగించపోవడంతో అసాంఘిక కార్యక్రమాలకి నిలయంగా మారడంతో సమీపం కాలనీ వాసులు ఆందోళన చెందుతున్నారనీ, వెంటనే ఆర్టీసీ అధికారులు ముళ్లకంప తొలగించాలని కోరారు. పంచాయతీ అధికారులు ఆ ప్రాంతాన్ని మల్ల విసర్జన జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని మూతపడ్డ మరుగుదొడ్లనే తెరిపించే ప్రయత్నం చేయాలని వారు కోరారు. సమావేశంలో సయ్యద్ బహుదిన వల్లి శంగార పాటే రాజకుమార్ ఎం. సుబ్రహ్మణ్యం నండూరి వెంకటేశ్వర రాజు చెవుల మురారి ఎస్కే నాగుల మీరా పాల్గొన్నారు

పెంపుడు జంతువులు పట్ల ప్రేమ చూపండి

జెవివి ప్రచురణల విభాగం రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బుజ్జిబాబు

జంతు ముఖాల మాస్కులు తగిలించుకున్న విద్యార్థులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పెంపుడు జంతువులు పట్ల ప్రేమగా మెలగాలని జనవిజ్ఞాన వేదిక ప్రచురణల విభాగం రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బుజ్జిబాబు అన్నారు. జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆద్వర్యంలో శనివారం నరసరావుపేటలో ఎస్ఆర్.కెటి ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ జంతు సంరక్షణ దినోత్సవం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.గురులింగం అధ్యక్షత వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దార్ల బుజ్జిబాబు మాట్లాడుతూ భూమిపై జంతువులకు కూడా బతికే హక్కు ఉందనీ, వాటిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. చిలకలూరిపేట కోర్టు మాజీ ఏజిపి దాసరి చిట్టిబాబు మాట్లాడుతూ జీవ వైవిధ్యాన్ని కాపాడు తోందని జంతువులేనని అన్నారు. జంతువులను చంపే హక్కు ఏ ఒక్కరికి లేదని అలా చంపితే నేరమని దీనికి కఠినమైన శిక్షలు ఉంటాయని అన్నారు. పిల్లలు ముఖాలకు జంతు ముఖాల మాస్కులు ధరించి 'తమను కాపాడాలి' అంటూ నినాదాలు చేశారు. విద్యార్థులకు 'పిల్లి ఇల్లు' పుస్తకాన్ని బహుమతిగా అందజేశారు. పాఠశాల గ్రంథాలయానికి జనవిజ్ఞాన వేదిక ప్రచురించిన 50రకాల బాల సాహిత్య గ్రంథాలను బహూకరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కొమ్మినేని సుధాకర్, ఫాతిమా రాణి, అపర్ణ పాల్గొన్నారు.

మహనీయులను నిత్యం స్మరించుకునే పుస్తకం "సదాస్మరామి"

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కృష్ణమోహన్

ప్రజాశక్తి - గుంటూరు

తెలుగు భాషకు, సంస్కృతికి, చరిత్రకు, కళలకు, వన్నె తెచ్చిన మహనీయుల చరిత్రలను సమగ్రంగా, సంగ్రహంగా గ్రంథస్తం చేసి వర్తమాన భవిష్యత్ తరాలకు దిశా నిర్దేశం చేసిన గ్రంథకర్త మండలి బుద్ధ ప్రసాద్ రాష్ట్రానికి గొప్ప వరమని హైకోర్టు ఉన్నత న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణ మోహన్ పేర్కొన్నారు. బొమ్మిడాల శ్రీకష్ణమూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, శాసన సభ్యులు మండల బుద్ధప్రసాద్ రచించగా మోదుగుల రవికృష్ణ సంపాదకత్వంలో శ్రీకష్ణమూర్తి ఫౌండేషన్ వెలువరించిన "సదాస్మరామి" పుస్తకావిష్కరణ సభ స్థానిక నగరంపాలెం కలెక్టర్ బంగ్లా రోడ్డు భారతీయ విద్యా భవన్‌లో నగర ప్రముఖల మధ్య ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జస్టిస్ కృష్ణ మోహన్ మాట్లాడుతూ అడవి బాపిరాజు, రాపాక, దాశరధి, దేవులపల్లి, వేటూరి, యద్దనపూడి సులోచన రాణి, ఎస్పీ బాలసుబ్రమణ్యం వంటి 39 మంది ఉద్దండుల జీవిత సంగ్రహాలను భవిష్యత్‌తరాలు చదువుకునేలా బుద్ధప్రసాద్ రాశారని అభినందించారు. సినీ, క్రికెటర్లు యువతరానికి ఆదర్శం కాదని మహనీయులైన చరిత్రను తెలుసుకునే అవకాశం సదాస్మరామి పుస్తకం తీరుస్తుందన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న ఈనాడు ప్రధాన సంపాదకులు ఎం. నాగేశ్వరరావు మాట్లాడుతూ మాతృమూర్తిని, మాతృభాషను, గ్రంథాలయాలను ఎవరు ఆదర్శంగా తీసుకుంటారో వారు జీవితంలో అత్యున్నత శిఖరాలను, అనుకున్న లక్ష్యాలను చేరుకుంటూ మాతృభూమి పట్ల ఎల్లప్పుడూ విశ్వాసం కలిగి ఉంటారన్నారు. పుస్తక రచయిత, శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ మహనీయుల గురించి రాసే అవకాశం తనకు దక్కటం, దానిని వెలువరించిన బొమ్మిడాల కృష్ణమూర్తి ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో న్యాయమూర్తి జగదీశ్వరి, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీతలు డాక్టర్ పాపినేని శివశంకర్, పెనుగొండ లక్ష్మీనారాయణ, భారతీయ విద్యా భవన్ కార్యదర్శి పి రామచంద్ర రాజు, బొమ్మిడాల శ్రీకష్ణమూర్తి ఫౌండేషన్ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు, పలువురు రచయితలు, సాహితివేత్తలు తదితరులు పాల్గొన్నారు.

"సదాస్మరామి" పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న జస్టిస్ కృష్ణమోహన్, అతిథులు

దాచేపల్లి పట్టణానికి 9వ ర్యాంకా?

మండిపడ్డ కాసు మహేష్ రెడ్డి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పల్నాడు జిల్లాలో ఎంతో చరిత్ర కలిగిన దాచేపల్లిని గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా మార్చమని నేడు అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో దాచేపల్లి పట్టణానికి 92వ ర్యాంకు రావడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దాచేపల్లి పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో గ్రామ పంచాయతీగా ఉన్న దాచేపల్లిని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మునిసిపాలిటీగా మార్చి తాగునీటికి రూ.16 కోట్లు అమృత భారత్ కింద తీసుకొచ్చామనీ, నేడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కనీస సౌకర్యాలు కూడా అందించలేక రాష్ట్రంలో ఉన్న 125 మున్సిపాలిటీలలో 92వ స్థానం దక్కేలా చేశారని అన్నారు. పిడుగురాళ్ళకు 110 ర్యాంకు వచ్చిందని ఇలాంటి పాలన వల్ల అభివృద్ధి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. గతంలో దాచేపల్లి పట్టణాన్ని ఆధునీకరించామని, వరదల సమయంలో పట్టణం మునిగిపోతుంటే సత్వరం పరిష్కరించామని అన్నారు. భవిష్యత్తులో ఇదే మున్సిపాలిటీలకు చివరి ర్యాంకులు కూడా వస్తాయని అన్నారు. నేడు పట్టణంలోని నారాయణపురంలో మంచినీళ్లు ఇవ్వమని అడిగితే బెల్ట్ షాపులు ఇస్తున్నారని ఎద్దేవ చేశారు. వైసిపి అధికారంలోకి రాగానే దాచేపల్లి పట్టణంలో మిగిలిన పనులు కూడా పూర్తి చేస్తామని అన్నారు. సమావేశంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ క్రాప్ నమోదుకు 25 తుది గడువు

ప్రజాశక్తి-ఈపూరు

ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఈపంట నమోదుకు ఈనెల 25 వరకు తుది గడువని ఏఓ ఆర్ రామారావు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక తనిఖీ, సవరింపులు, మార్పు చేర్పులకు ఈనెల 30 వరకు అవకాశం ఉంటుందన్నారు.తుది జాబితాను ఈ నెల 31న రైతు సేవా కేంద్రాలలో ప్రదర్శిస్తామన్నారు.

కంటి పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ రామలింగారెడ్డి

పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణం తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలోని సంఘ భవన కార్యాలయంలో శనివారం డాక్టర్ రామలింగారెడ్డి మ్యాక్సీ విజన్ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో పెన్షనర్లకు ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు మానం సుబ్బారావు మాట్లాడుతూ శరీర అవయవాలలో అతి సున్నితమైన అవయవం కన్ను అన్నారు. ప్రతి ఒక్కరు కంటి ఆరోగ్యం పట్ల జాగ్రత్త తీసుకోవాలన్నారు. ఆరోగ్యశ్రీ, ఏదైనా హెల్త్‌కార్డు ఉన్నవారికి ఆపరేషన్లు ఉచితంగా చేస్తామని హాస్పిటల్ యాజమాన్యం తెలిపినట్లు మానం సుబ్బారావు తెలిపారు. ఈ అవకాశాన్ని పెన్షనర్లు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సిసి ఆదెయ్య, కోశాధికారి ఎం ఎస్ ఆర్ కె ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ పచ్చల నాగభూషణం, హనుమంతరావు పాల్గొన్నారు.

27 న జిల్లా పెన్షనర్ల సంఘం సర్వసభ్య సమావేశం

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం పల్నాడు జిల్లా శాఖ సర్వసభ్య సమావేశం ఈ నెల 27న నిర్వహించ నున్నట్లు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షుడు మానం సుబ్బారావు, కార్యదర్శి సి.సి.ఆదెయ్య తెలిపారు. సమావేశానికి సంఘంలో సభ్యత్వం కలిగిన ప్రతిపెన్షనర్ హాజరై విజయవంతం చేయాలని కోరారు. పెన్షనర్ల సమస్యలపై చర్చించి కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు.

కూటడానికి సిద్ధంగా..

పోలీస్ క్వార్టర్స్

పెచ్చులూడిపోయి కూలడానికి సిద్ధంగా ఉన్న పోలీసు క్వార్టర్స్, ఆవరణలో మొలిచిన పిచ్చి మొక్కలు

ప్రజాశక్తి- తాడేపల్లి

స్థానిక పోలీస్ స్టేషన్‌లో అప్పటి అవసరాలకు తగిన విధంగా 1985లో నిర్మించిన పోలీస్ క్వార్టర్స్ శిథిలావస్థకు చేరాయి. ఎప్పుడు కూలిపోదామని ఎదురుచూస్తున్నట్లు గోడలు, స్లాబు పెచ్చులూడి వెక్కిరిస్తున్నట్లు కనబడుతున్నాయి. బిల్డింగ్ మొత్తం పాడైపోయి, గోడలకు చెట్లు మొలిచాయి. ఆ పరిసర ప్రాంతమంతా పిచ్చి చెట్లు మనిషి దుర్వాసన వెదజల్లుతోంది. ప్రస్తుతం పోలీస్ క్వార్టర్స్‌లో ఎవరూ నివాసం ఉండటం లేదు. దీంతో బిల్డింగ్ విషసర్పాలకు ఆసరాగా మారింది. బిల్డింగ్ ముందు భాగంలో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. కుక్కల గురించి చెప్పాల్సిన అవసరమే లేదు. ఆ ప్రాంతమంతా పిచ్చి చెట్లు మొలిసి చిట్టడవిని తలపిస్తుండటంతో దోమలు విజృంభణకు అడ్డే లేకుండా పోయింది. ఏ క్షణంలో అయినా కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న పోలీస్ క్వార్టర్స్ భవనాన్ని ముందుగానే తగిన యంత్రాలను పెట్టి కూల్చివేస్తే మంచిదని స్థానికులు భావిస్తున్నారు. లేదంటే భవనం పక్కగా బజార్లో వందల మంది నివసిస్తున్నారు. నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. ఆ సమయంలో జరగరాని జరిగితే పెద్ద ఎత్తున ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని స్థానికులు భావిస్తున్నారు. పోలీసు ఉన్నతాధికారులు తగిన చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మోడీకి వత్తాసు పలుకుతున్న టిడిపి, జనసేన

మాట్లాడుతున్న సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ

ప్రజాశక్తి-తాడేపల్లి

తమ స్వార్థ ప్రయోజనాల కోసం కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి రాష్ట్రంలోని టిడిపి, జనసేన పార్టీలు మద్దతు పలుకుతున్నాయని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ విమర్శించారు. ఉండవల్లి సెంటర్ సిపిఎం కార్యాలయంలో ఆ పార్టీ రాజధాని డివిజన్ కమిటీ సమావేశం కుంభా ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. అమెరికా ఆడమన్నట్లు నాకు కేంద్రంలోని మోడీ, ఇటు రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం వంతపాడుతున్నాయని ఎద్దేవా చేశారు. అదనపు సుంకాలు పెంచి భారత్ ను తను అదుపు ఆజ్ఞలో ఉంచుకోవాలని ట్రంపు చేస్తున్న ప్రయత్నాల పట్ల కేంద్ర ప్రభుత్వం మౌనం వహించడం ఏమాత్రం సరైనది కాదని నేతాజీ ఆందోళన వ్యక్తం చేశారు. రష్యా చైనా దేశాలపై ఉన్న ఉక్రోషాన్ని ట్రంప్ భారత్ పై చూపుతున్నారని, అనేక ఆంక్షలు విధిస్తున్నారని, ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికాలోని భారతీయులపై ట్రంప్ విద్వేషాన్ని రెచ్చగొడుతున్నారని చెప్పారు. భారతదేశం నుండి అమెరికా వెళ్లి చదువుతున్న విద్యార్థులను ట్రంప్ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. సామ్రాజ్యవాద దేశమైన అమెరికా తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని, ఈ సంక్షోభం నుండి బయట పడేందుకు అభివృద్ధి చెందుతున్న దేశాలపై అదనపు సుంకాలు విధిస్తుందని పేర్కొన్నారు. ట్రంప్ విధానాల ను భారత పౌరులు అందరూ వ్యతిరేకించాలని నేతాజీ కోరారు. సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి మాట్లాడుతూ రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధి చూపించడం లేదని విమర్శించారు. తమ సమస్యలు పరిష్కారం కోసం రైతులు, వివిధ వర్గాల ప్రజలు కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఎదుర్కొంటున్న చిన్నచిన్న సమస్యలు కూడా పరిష్కారం కావడం లేదని రైతులు వాపోతున్న, ప్రభుత్వ అధికారుల్లో చలనం లేదని మండిపడ్డారు. రాజధానిలోనివసిస్తున్న పేదలకు ఉపాధి దొరకడం లేదని, ఉపాధి కల్పించే విషయంలో ప్రభుత్వం ఏమాత్రం శ్రద్ధ చూపించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు రాజధాని రైతులు, ప్రజలు, పేదలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల స్పందించి పరిష్కరించాలని రవి కోరారు. ఈసమావేశంలో సిపిఎం రాజధాని డివిజన్ నాయకులు ఎం.భాగ్యరాజు, జె.నవీన్ ప్రకాష్, వల్లభాపురం వెంకటేశ్వరరావు, పేరం బాబురావు, జి.చెంచయ్య, కె.రామకృష్ణ, షేక్ జానీ, పార్వతి, షేక్ ఖాదర్ బాబా తదితరులు పాల్గొన్నారు.

తుళ్లూరు పోలీస్ స్టేషన్ల పరిశీలిస్తున్న ఎస్‌పి వకుల్ జిందాల్

రాజధానిలో నిఘా పెంచుతాం

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతిలో నిఘాను మరింత పెంచుతామని పరుస్తామని జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ చెప్పారు. రాజధాని ప్రాంతం తుళ్లూరు పోలీస్ స్టేషన్‌ను ఆయన శనివారం పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. నేర సంబంధమైన అంశాలు, కట్టడికి తీసుకుంటున్న చర్యలు గురించి ఆరా తీశారు. అనంతరం ఎస్‌పి మాట్లాడుతూ రాష్ట్ర సచివాలయం, హైకోర్టు తుళ్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోనే ఉంటాయని, రాజధాని ప్రాంతంలో శాంతిభద్రతలకు సంబంధించిన ప్రతి అంశంకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. రాజధానిలో డ్రోన్‌లతో నిఘాను పటిష్ఠ పరుస్తామని ఎస్‌పి చెప్పారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడి సమస్యలు ఏమైనా ఉంటే తన దృకి తీసుకురావాలని సూచించారు. సిబ్బంది కొరత లేకుండా చూస్తామన్నారు. రాజధాని నేపథ్యంలో విఐపి మూమెంట్ అధికంగా ఉన్నందున ట్రాఫిక్ సమస్యల తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిఎస్‌పి మురళీకృష్ణ, సిఐలు పాల్గొన్నారు.

సాహితీ లోకానికి లల్లాదేవి సేవలు ఎనలేనివి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

సాహితీ లోకానికి లల్లాదేవి చేసిన సేవలు ఎనలేనివని స్థానిక ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు కొనియాడారు. ఆనారోగ్యంతో మృతి చెందిన స్థానిక నిమ్మగడ్డవారి పాలెం గ్రామానికి చెందిన ప్రముఖ సాహితీవేత్త, నవల రచయిత పరుచూరి నారాయణాచార్యులు (లల్లాదేవి) కుటుంబాన్ని ఆయన శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణచార్యులు (లల్లాదేవి) రచనలు పాఠ్యపుస్తకాలలో పొందు పరిచిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. చలనచిత్ర సీమలో ఎన్‌టిఆర్ సమకాలీకులుగా, ఎంతోమంది రచయితలకు ఆదర్శ ప్రాయాలుగా సేవలందించారని, ఆయన రచనలు సినిమాలు రూపొందాలని, ఇతర భాషల్లో కూడా ఆయన సాహితీ కుసుమాల వికసించాయని అంత పేరు ప్రఖ్యాతలు సంపాదించిన ఆయన క్రమశిక్షణతో సాధారణ జీవితం గడపటం దైవ సేవలో గడుపుతూ తనువు చాలించడం సాహితీ రంగానికి తీరని లోటన్నారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. పరామర్శించిన వారిలోజనసేన కోఆర్డినేటర్ కొర్రపాటి నాగేశ్వరరావు, రాష్ట్ర తెలుగు రైతు మీడియా కోఆర్డినేటర్ గింజుపల్లి వెంకటేశ్వర రావు, జిల్లా అధికార ప్రతినిధి కల్లూరి శ్రీనివాసరావు, ప్రతిపాడు మండల పార్టీ అధ్యక్షులు గింజుపల్లి శివరాంప్రసాద్ , రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు ఇమ్మడి లీలామల్లేశ్వరరావు తదితరులు ఉన్నారు.

లల్లాదేవి కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు, పార్టీ నాయకులు

నివాళులర్పిస్తున్న నాయకులు

సిపిఎం అభిమాని మాణిక్యమ్మ మృతి

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండలంలోని చిలువూరు గ్రామానికి చెందిన సిపిఎం అభిమాని గొట్టిముక్కల మాణిక్యమ్మ (90) అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందారు. కుటుంబం మొత్తం సిపిఎంలో పనిచేశారు. గొట్టుముక్కల బ్రహ్మనాయుడు బాలచంద్రుడు చిన్ననాయుడు, అల్లుడు కుంచికర జోజి, కుమార్తె మరియమ్మ వీరంతా ఉద్యమాల్లో పనిచేసిన వారే. మాణిక్యమ్మ కొంతకాలంగా అనారోగ్యంగా బాధపడుతున్నారు. వైద్యం చేయించుకుంటూ శుక్రవారం సాయంత్రి మృతిచెందారు. ప్రాంతంలో అనేక భూ పోరాటాలు, కూలిపోరాటాలు సామాజిక పోరాటాలలో పాల్గొన్నారు. ఈమె మృతి వార్త తెలుసుకుని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కె.ఉమామహేశ్వరరావు శనివారం గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆమె భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మాణిక్యమ్మ పార్టీ కార్యక్రమంలో చుకుగ్గా పాల్గొనేవారని కొనియాడారు. మంచి కార్యకర్తను కోల్పోయా మన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జెట్టి బాలరాజు సభ్యులు కె.జయపాల్, కె.భిక్షాలు, వి.మురళి, బి.సాంబశివరావు బాలచంద్రుడు పి.అంకాలు పాల్గొన్నారు.

దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

305వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

చట్ట ప్రకారం తమకు రావాల్సిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు శనివారం నాటికి 305వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో పిచ్చయ్య, డి.నాగేశ్వరావు, వై.సాంబశివరావు, ఆర్.ఇశ్రాయిల్, యహోషువ కూర్చున్నారు. దీక్షలను యూనియన్ నాయకుడు కె.స్టీవెన్, ఆదినారాయణ, గురవయ్య, ఆశీర్వాదం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ ఎన్నికల సందర్భంగా ఈ ప్రాంతానికి వచ్చి, సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యను పరిష్కరిస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో వై.రమాదేవి, దుర్గాభవాని, శివకుమారి, శరమ్మా, కాసమ్మ, హిమాంబి, రిబ్కా, సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

రాజారావును సన్మానిస్తున్న మేకల మోహన్ రావు

రాజారావుకు సన్మానం

ప్రజాశక్తి - మంగళగిరి : ఆంధ్ర ప్రదేశ్ లెదర్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (లిప్ క్యాప్) 53వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం మంగళగిరిలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఎడ్యుకేషనల్ సొసైటీలో ఆంధ్రప్రదేశ్ చర్మకార సేవా సంఘం వ్యవస్థాపకులు బుల్లా రాజారావు, మంగళగిరి నియోజకవర్గం డోలాస్ నగర్ లోని "జన చైతన్య వేదిక ప్రచార కమిటీ" అధ్యక్షులు మాచర్ల ఏసోబులను సొసైటీ చైర్మన్ మేకల మోహనరావు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

గాంధీ పార్కులో లైటింగ్‌ను పరిశీలిస్తున్న కమిషనర్

గాంధీ పార్క్‌లో లైటింగ్ ఏర్పాటు చేయండి

ప్రజాశక్తి-గుంటూరు

గాంధీ పార్క్‌లో తగిన లైటింగ్ ఉండేలా లైట్లు ఏర్పాటు చేయాలని, అలాగే పార్క్ పరిసరాల్లో మెరుగైన పారిశుధ్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులను నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. శనివారం కమిషనర్ గాంధీ పార్క్, ఎస్‌వివిఎన్ కాలనీ, తదితర ప్రాంతాల్లో పర్యటించి, పారిశుధ్య, అభివృద్ధి పనులను పరిశీలించి సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గాంధీ పార్క్‌లో లైటింగ్ ఉండేలా ఇంజినీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. పచ్చదనం ఉండేలా పార్క్ సిబ్బంది మొక్కలు నాటడం, రోజువారీ మెయిన్టెన్ చేయాలన్నారు. ఎస్‌వివిఎన్ కాలనీలో పలు అభివృద్ధి పనులను పరిశీలించి, పనులు చేపట్టేటప్పుడు విద్యుత్ పోల్స్ షిఫ్ట్ చేయడం, డ్రైన్లకు అడ్డుగా ఉండే వాటిని తొలగించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రజారోగ్య కార్మికులు ప్రధాన రోడ్లను స్వీపింగ్ చేసి, వచ్చిన మట్టిని డివైడర్‌లో వేస్తున్నారని, అలా వేయకుండా చూడాలని ప్రజారోగ్య అధికారులు, కార్యదర్శులను ఆదేశించారు. ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు స్థానికంగా ప్రజల నుండి అందే ఫిర్యాదులను సానుకూలంగా పరిశీలించి, నూరు శాతం పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పర్యటనలో పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నారాయణ శాస్త్రి

జిఎస్‌టి తగ్గింపుపై అవగాహనా కార్యక్రమం

ప్రజాశక్తి - మాచర్ల

జిఎస్టి 2.0 ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గించిన పని ప్రయోజనాలను వినియోగదారులకు అందించాలని పిడుగురాళ్ల వాణిజ్య పనుల శాఖ అసిస్టెంట్ కమిషనర్ పి.నారాయణశాస్త్రి కోరారు. మున్సిపల్ కార్యాలయంలో వ్యాపారులు అకౌంటెంట్స్ ఆడిటర్లుతో కలిసి జీఎస్టీ 2.0 పై అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన నారా యణ శాస్త్రి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ నాలుగు పన్ను శ్లాబులను రెండుశ్లాబులకు కుదించినట్లు వివరించారు. మోటారు వాహనాల అధికారి శేషురెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి నవీన్‌కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో వాణిజ్య పన్నుల శాఖ డిసిటీఓ శేషగిరిరావు అధికారులు పీటర్‌బాబు ఇమ్రాన్‌ఖాన్ ఆడిటర్లు వ్యాపార సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వెల్దుర్తి

మధ్యతరగతి కుటుంబాల ఉన్నతి కోసమే కేంద్రం అనేక ఉత్పత్తులపై జీఎస్టీని ఎత్తివేసిందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. శని వారం మండల పరిధిలోని మండాది గ్రామంలో పిడుగురాళ్ల కమర్షియల్ టాక్స్ కమిషనర్ నారాయణశాస్త్రి ఆధ్వర్యంలో కేంద్రం కుదించిన జీఎస్టీపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించేదుకు నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యే జూలకంటి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో వెల్దుర్తి ఎంపీడీవో ప్రసాద్, మండల స్థాయి అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

ఆటో డ్రైవర్ల సేవ పథకం

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల పట్టణంలో ఆటోడ్రైవర్లు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం ప్రభుత్వం విడుదల చేసిన రూ.కోటి 91లక్షల 55వేల చెక్కులను ఆటో డ్రైవర్లకు ఒక్కొక్కరికి రూ.15వేల చొప్పున అందజేశారు. కార్యక్రమంలో ట్రైకింగ్ ఇన్స్పెక్టర్ శేషిరెడ్డి, మాచర్ల మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, మున్సిపల్ చైర్మన్ మదార్ సాహెబ్, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ కొమర దుర్గారావు, పార్టీ సీనియర్ నాయకులు పి. అంజయ్య, కె.రామాంజనేయరెడ్డి, కె. సైదయ్య, వై. కేశవరెడ్డి, ఎం.చిన్న వెంకటరామిరెడ్డి, వజ్రం నాయక్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పిడుగురాళ్ల

పట్టణంలోని టిడిపి కార్యాలయం వద్ద ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటో ర్యాలీని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు జండా ఊపి ఆటో ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుబ్బారావు, టిడిపి సీనియర్ నాయకులు వున్నం నాగ మల్లికార్జునరావు, కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

ఆటో డ్రైవర్ల కుటుంబాలు ఉన్నత స్థితికి చేరటానికి ఆటోడ్రైవర్ సేవలో పేరుతో ఒక్కొక్కరికి రూ.15వేలు ఇచ్చారని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలిపారు. శనివారం స్థానిక సెయింట్ ఆన్స్ హై స్కూల్లో 1039 ఆటో డ్రైవర్లకు రూ.1,55,85,000 నగదును అందించారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి లోకేష్ పని చేస్తున్నారన్నారు. ఈ పథకం ద్వారా ప్రతి ఆటో డ్రైవర్‌కు నేరుగా ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి కుటుంబ జీవన ప్రమాణాలు మెరుగుపడటమే కాకుండా, డ్రైవర్ల కష్టానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందనే నమ్మకం కలుగుతుందన్నారు. మండల టిడిపి అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, టిడిపి జిల్లా కార్యదర్శి ఆర్తిమళ్ల రమేష్, సొసైటీ చైర్ పర్సన్ ఏటుకూరి రత్నకుమార్, తహశీల్దార్ ఎన్ ధన లక్ష్మి, ఎంపీడీవో సాయిలీల, మండల పరిపాలన అధికారి సోమయాజులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పిడుగురాళ్లలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

సత్తెనపల్లిలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఆటో డ్రైవర్ల సేవ పథకాన్ని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ శనివారం ప్రారంభించారు. సత్తెనపల్లి నియోజకవర్గంలోని 1266 మంది లబ్దిదారులకు రూ. తకోటి తొంబై లక్షల 90 వేల రూపాయల చెక్కును ఆటో డ్రైవర్లకు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సూపర్ సిక్స్ పథకాలను సూపర్‌హిట్ చేసిందని చెప్పారు. గత ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకు రూ.10 వేలు అందజేస్తే కూటమి ప్రభుత్వం రూ.15 వేలు ఇచ్చిందన్నారు. కూటమినాయకులు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు సత్కారం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఉచిత బస్సు పథకం వల్ల నష్టపోతున్న ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం ఏడాదికి రూ.15 వేలు ఇచ్చి ఆర్థికంగా ఆదుకుంటుందని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆటోడ్రైవర్ల సేవా పథకం ప్రారంభం సందర్భంగా శనివారం స్థానిక తూర్పు శాసనసభ్యులు నసీర్ అహ్మద్ కార్యాలయంలో ఆటోడ్రైవర్లకు నూతన దుస్తులు బహూకరించి సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్, ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రీన్ ట్యాక్స్ తగ్గించారని తెలిపారు. మాట చెప్పినట్టుగా మహిళకు స్త్రీశక్తి పథకం ద్వారా ఉచిత ప్రయాణం అమలు చేశామని, అయితే దీని కారణంగా ఆటోడ్రైవర్లు ఇబ్బందులు పడకుండా చూశామని తెలిపారు. ప్రజా పాలన అంటే అన్ని వర్గాలకు సమ న్యాయం చేయడమని, ఇది కేవలం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని పేర్కొన్నారు.

ఆటో డ్రైవర్లను సన్మానం చేస్తున్న మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే నజీర్ అహ్మద్

పర్యాటక ప్రాంతాల్లో లిడ్ క్యాప్ స్టాళ్ళు ఏర్పాటు

పర్యాటక మంత్రి కందుల దుర్గేష్

ప్రజాశక్తి - గుంటూరు

లెదర్ ఇండస్ట్రీ అభివృద్ధిలో భాగంగా రాష్ట్రంలోని టూరిజం ప్రాంతాల్లో లిడ్ క్యాప్ స్టాళ్ళు ఏర్పాటు చేసి లెదర్ ఉత్పత్తులకు ప్రోత్సాహం కల్పిస్తామని మంత్రి కందుల దుర్గేష్ హామీ ఇచ్చారు. శనివారం గుంటూరు జిల్లాలోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగిన లిడ్‌క్యాప్ ఆవిర్భావ దినోత్సవంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిడ్ క్యాప్ ద్వారా శిక్షణ పొందిన యువతకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. లెదర్ ఇండస్ట్రీ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక పరిపుష్టిని అందించి దోహదపడాల్సిన అవసరాన్ని మంత్రి దుర్గేష్ వివరించారు. పాదరక్షలు తయారు చేసే ప్రత్యేక సంస్థగా విరాజిల్లుతున్న లిడ్ క్యాప్ ద్వారా లెదర్ ఇండస్ట్రీ అభివృద్ధి జరగాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర లెదర్ ఇండస్ట్రీకి మల్టీ నేషన్ కంపెనీలతో పోటీ పడే సత్తా ఉందన్నారు. ఆ సంస్థకు గత వైభవాన్ని తిరిగి తెచ్చే విధంగా లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లిమాణిక్యాలరావు చేస్తున్న కృషిని అభినందించారు. లెదర్ ఇండస్ట్రీని అభివృద్ధి చేసి సంబంధిత ఇండస్ట్రీపై ఆధారపడిన యువతకు సముచిత స్థానం కల్పించే బాధ్యత కూటమి ప్రభుత్వానిదన్నారు. లిడ్ క్యాప్ సంస్థకు నిధులు మంజూరు చేసే విధంగా కృషి చేస్తామన్నారు. అనంతరం సిబిఎన్ రక్షా కేంద్రాలను మంత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు జిల్లా స్థానిక ఎమ్మెల్యేలు మాధవి, నజీర్ అహ్మద్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బుర్ల రామాంజనేయులు, లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాల రావు, టీడీపీ సీనియర్ నాయకులు వర్ల రామయ్య, లిడ్ క్యాప్ ఎండీ, ప్రసన్న వెంకటేష్, కలెక్టర్, ఇతర అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

లిడ్ క్యాప్ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న మంత్రి దుర్గేష్

చెక్కును అందజేస్తున్న వలివేటి ధర్మారావు

సంఘం డెయిరీ చెక్కు పంపిణీ

ప్రజాశక్తి - పెదకూరపాడు

పాల ఉత్పత్తి దారుల సంక్షేమమే లక్ష్యంగా సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ ఆధ్వర్యంలో పని చేస్తోందని డైరెక్టర్ వలివేటి ధర్మారావు అన్నారు. ఆగస్టు 2న మృతి చెందిన పాల కేంద్ర సభ్యుడు చిలువూరి లింగయ్య కుటుంబానికి రూ.50వేల చెక్కును, రూ.10వేల నగదును అందజేశారు. కార్యక్రమంలో ఉంగుటూరు బిఎంసి ఇంచార్జి ఆనంద్, సూపర్‌వైజర్, బాజీబాబు, పాలకేంద్రం అధ్యక్షులు గుత్తికొండ శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి ఈదా అజయ్ కుమార్ రెడ్డి, చిలువూరి రమేష్ పాల్గొన్నారు.

విద్య ద్వారానే మార్పు

ప్రజాశక్తి-ముప్పాళ్ల

విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని కృష్ణాజిల్లా కార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ కె.బేబీ అన్నారు. మండల కేంద్రంలోని ముప్పాళ్లలో స్థానిక ఏరియా కోఆర్డినేటర్ కె.జగదీష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బాలబాట డెవలప్ మెంట్ ఆర్గనైజర్ల సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. బాలబాట ద్వారా నాలుగు అంశాల తో కూడిన విద్యను అందిస్తూ పేద విద్యార్థులకు విద్యను అందించ వచ్చన్నారు. పల్నాడు జిల్లా డిప్యూటీ డైరెక్టర్ జి.సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం బాలబాటలు ఏర్పాటు చేసి నూతన విద్యా విధానంలో లబ్ది చేకూరేలా గురుకుల పాఠశాలలో పిల్లలు చేరితే ఐదు నుంచి ఇంటర్ వరకు ఉచిత విద్యను అభ్యసించ వచ్చన్నారు. కార్యక్రమంలో బాలబాట విద్యార్థుల తల్లిదండ్రులకు రెండునెలల నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. పి.అరుణ, బి.మంజుల పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

ప్రజాశక్తి - మాచర్ల

మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గం జనసేన సభ్యులు వల్లభనేని బాలశౌరి వ్యక్తిగత పనుల నిమిత్తం శనివారం మాచర్లకు విచ్చేశారు. పట్టణంలోని కె.సి.పి. గెస్ట్ హౌస్‌లో ఆయన బస చేశారు. మాచర్ల నియోజకవర్గ జనసేన నాయకులు ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. మాచర్ల నియోజకవర్గ జనసేన సమన్వయకర్త బుసా రామాంజనేయులు, ఉమ్మడి జిల్లా కార్యదర్శి పులిహరి, మాచర్ల పట్టణ జనసేన నాయకులు, ప్రముఖ న్యాయవాది బత్తుల బాబురావు బాలశౌరితో భేటీ అయ్యారు. బాలశౌరి మాట్లాడుతూ మాచర్ల నియోజక వర్గంలో పార్టీ అభివృద్ధి, బలోపేతంపై నాయకులతో చర్చించారు. ముఖ్యంగా రాబోయే స్థానిక ఎన్నికలకు జనసేన పార్టీ సంసిద్ధంగా ఉండాలని, ఎన్నికల బరిలో పోటీ చేసేందుకు ఇప్పటి నుంచే సమాయత్తం కావాలని పార్టీ నాయకులకు, కార్యకర్త లకు ఆయన దిశానిర్దే శం చేశారు. నియోజక వర్గంలో పార్టీ పటిష్టతకు చేపట్టాల్సిన చర్యల పై చర్చించారు. అనంతరం, పార్టీ శ్రేణులు బాలశౌరిని సన్మానించారు. మాచర్ల మండల అధ్యక్షులు సాంబ శివరావు, వెల్దుర్తి మండల అధ్యక్షులు మల్లయ్య, మండల అధ్యక్షులతో పాటు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలశౌరిని సన్మానిస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు



ప్రత్తిపాడులో తమకు డబ్బులు పడ్డాయని చూపుతున్న ఆటో కార్మికులు, దుగ్గిరాల నుండి ప్రకాశం బ్యారేజీకి బస్సులో వెళుతున్న ఆటో డ్రైవర్లు ప్రజాప్రతినిధులు, తెనాలిలో ఆటోడ్రైవర్లకు అవగాహన సదస్సు

ఆటో డ్రైవర్లూ మన కుటుంబ సభ్యులే

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ఆటో డ్రైవర్ అంటే వారు మన కుటుంబ సభ్యులు అని ప్రత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు అన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల భాగంలో ఆటో డ్రైవర్లు సేవలో కార్యక్రమం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలతో నివాళులర్పించారు. అనంతరం ఆటోలతో ఎంపీడీఓ కార్యాలయం వద్దకు ర్యాలీగా సభ ప్రాంగణానికి చేరుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రథ సారథులకు 2,96,629 మందికి లబ్ధిచేకూరుతుందన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో మొత్తం 1145 మంది లబ్ధిదారులు ఉన్నారని, వారికి కోటీ డెబ్బై ఒక లక్షల డెబ్బై ఐదు వేలు ఖర్చు అవుతుంన్నారు. ఆటో డ్రైవర్లు అంశం మ్యానిఫెస్టోలో లేదు అయిన వారి కుటుంబ బాధలు దృష్టిలో పెట్టుకొని వారి కోసం పథకం రూపొందించారు అన్నారు. వైసీపీ హయాంలో ఆటో డ్రైవర్ లకు కనీస గౌరవం కూడా దక్కడం లేదు అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతున్న సమయంలోనే ఆటో కార్మికులకు మెసేజ్ వచ్చింది అని ఆనందంతో ఎమ్మెల్యే వద్దకు వెళ్ళి చూపిం చారు. జనసేన పార్టీ ఇంచార్జ్ కూరపాటి నాగేశ్వరావు, రాష్ట్ర రైతు మీడియా కోఆర్డినేటర్ గింజుపల్లి వెంకటేశ్వరావు మాట్లాడారు. కార్యక్రమంలో జడ్పీసిఈఓ జ్యోతి బసు, ఎంపీడీఓ శివపార్వతి, రాష్ట్ర బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కాసు పెంటరెడ్డి, ప్రత్తిపాడు మార్కెట్ యార్డు చైర్మెన్ బోదలపాటి అమరేశ్వరీ, మండల కన్వీనర్లు గింజుపల్లి శివరాంప్రసాద్, కోడూరి రాంబాబు, మామిళ్ళ పల్లి రామ్ గోపాల్ వర్మ,లీలా మల్లేశ్వరరావ, మర్రి సాంబశివరావు, నిమ్మగడ్డవారిపాలెం సొసైటీ ప్రసిడెంట్ మల్లం రామకృష్ణ, పాతమల్లాయపాలెం సొసైటీ ప్రసిడెంట్ కుర్రీ సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల

సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో అమలు చేస్తూ ప్రజాప్రయోజన పథకాలు అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి గూడూరు వెంకటరావు కొనియాడారు. ప్రకాశం బ్యారేజ్ వద్ద ప్రభుత్వం చేపట్టిన ఆటో డ్రైవర్ సేవలో కార్యక్రమంలో పాల్గొనేందుకు శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుండి బయలుదేరిన ఆటో డ్రైవర్లను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ఆటో డ్రైవర్లతో కలిసి ప్రజా ప్రతినిధులు బస్సులో వెళ్లారు. మండల వ్యాప్తంగా 54 లక్షల 60 వేల రూపాయలు 364 మంది ఆటో డ్రైవర్ల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు ఇన్‌చార్జి వి.చంద్రమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యార్డ్ చైర్మన్ ఉన్నం ఝాన్సీ, టిడిపి మండల అధ్యక్షులు కేశంనేని శ్రీ అనిత, కేశంనేని వాసు బాబు, వెనిగళ్ళ శ్రీకృష్ణప్రసాద్, పసుపులేటి శ్రీనివాసరావు, చుండూరు ఉమామహేశ్వరరావు, ఈఓపిఆర్డి జవహర్‌లాల్ నెహ్రూ, ఏపీఎం సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు అవగాహన..

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో శనివారం ప్రభుత్వం ప్రకటించిన హామీలలో ఒకటైన 'ఆటో డ్రైవర్ సేవలో' పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక అధ్యక్షతన జరిగిన కార్యక్ర మంలో ఎంవిఐ టి.రాఘవరావు, కమిషనర్ జె.రామ అప్పలనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి రూ.15వేలు ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ శ్రీకాంత్, ఆటో డ్రైవర్స్, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడికొండ

రాష్ట్రంలో ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం అండగా ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. తాడికొండ వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో శనివారం ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం నిర్వహించారు. ఆటో డ్రైవర్లను ఉద్దేశించి అయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల బతుకు భారమైన నేపథ్యంలో వారి ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఆటోపై జీవనం సాగిస్తున్న వారికి ఏడాదికి రూ. 15000 ప్రభుత్వం అందిస్తోందన్నారు. అనంతరం ఆటోలో పోలీస్ స్టేషన్ వరకు ప్రయాణించారు. కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ ఇన్‌చార్జి కంతేటి బ్రహ్మయ్య, జనసేన నాయకులు బేతపూడి విజయ్ శేఖర్, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొమ్మారెడ్డి కిరణ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

ప్రజాశక్తి - తాడేపల్లి

సిఎం చంద్రబాబు ఆటో సోదరులను ఆదుకు నేందుకే, ఆటో డ్రైవర్ల సేవలో పథకం పండుగ వాతావరణం తీసుకు వచ్చారని టీడీపీ తాడేపల్లి మండల మాజీ అధ్యక్షులు కొమ్మా రెడ్డికిరణ్ అన్నారు. శనివారం ఎంటిఎంసి పరిధిలోని గుండిమెడ గ్రామం నుంచి సీతానగరం వరకు కొమ్మారెడ్డి కిరణ్ ఆధ్వర్యంలో ఆటో కార్మికులతో కలసి భారీ ర్యాలీ నిర్వహించారు. కిరణ్ మాట్లాడుతూ సిఎం, ఉపముఖ్యమంత్రి, మంత్రి నారా లోకేష్ ఆటోడ్రైవర్ల కష్టాలని చూసి ఈ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కాసరాగడ్డ శ్రీనివాస రావు, చిగురుపాటి సుబ్బారావు, నామాతోటి రాంబాబు, ఖాసీం బాబు, ఇప్పటం సొసైటీ చైర్మన్ బాపయ్య, పలువురు కూటమి నాయకులు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

చరిత్రకు తర్పణాలొదిలిన బిజెపి

మాట్లాడుతున్న దిలీప్

ప్రజాశక్తి - పొన్నూరు

ఆర్ఎస్ఎస్ ప్రస్థానానికి వందేళ్లు పూర్తయిన సందర్భంగా ఎన్డీఏ ప్రభుత్వం వంద రూపాయల ప్రత్యేక నాణేన్ని విడుదల చేయటం దేశ స్వాతంత్ర్య సంగ్రామోత్సవ చరిత్రకు తర్పణాలొదిలినట్లే అని పొన్నూరు మండల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి దిలీప్ అన్నారు. బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ సేవల్ని గుర్తిస్తూ విడుదల చేసిన ప్రత్యేక వంద రూపాయల నాణెం పై అభ్యంతరం తెలిపిన దిలీప్ స్పందిస్తూ - 'వసుదైక కుటుంబక భావన అనే పునాదులపై మనుగడ సాగిస్తున్న ఈ దేశంలో ఆర్.ఎస్.ఎస్ వంటి మతోన్మాదపు కలుపు మొక్క వందేళ్లుగా విద్వేషాగ్నిని చిమ్ముతూ దేశ అంతర్గత ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తోందని విమర్శించారు. ప్రజల మనస్సులో మతపరమైన విభజన తెచ్చి ఆర్.ఎస్.ఎస్ మనుగడ సాగిస్తుందని అన్నారు. రెండు వందల సంవత్సరాలు సాగిన దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో ఎక్కడా వీరి ఊసేలేదని, స్వాతంత్ర్యం సిద్ధించే రెండు దశాబ్దాల ముందు ఏర్పడ్డ ఈ సంస్థ బ్రిటీష్ పాదసేవ చేస్తూ అనేకమంది స్వాతంత్ర్య వీరుల ఉసురు తీసేందుకు దోహదపడిందని దుయ్యబట్టారు. తమ ఉనికిని దేశవ్యాప్తం చేసుకునేందుకే మహాత్మా గాంధీని ఆర్ఎస్ ఎస్ కాల్చి చంపిందని అన్నారు. 11 సంవత్సరాలుగా ఈ దేశంలో ఆర్ఎస్ఎస్ సంస్థే ప్రభుత్వాన్ని నడుపుతుందన్న దిలీప్ త్వరలో మోదీ-షా లు సావర్కర్ కు భారతరత్న తోపా టుగా గోద్రా వీరుల పేరిట కొంతమంది స్వయం సేవకులతో స్టాంపులను విడుదలచేసినా ఆశ్చర్యం ఉండదని దుయ్య బట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఈ నాణేన్ని రద్దు చేసి ఆర్ఎస్ఎస్‌పై నిషేధాన్ని విధించటం ఖాయమన్నారు.

దోషులను కఠినంగా శిక్షించాలి : కెవిపిఎస్

ప్రజాశక్తి - తుళ్ళూరు

చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం దేవళంపేటలో అర్ధరాత్రి అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన దోషులను కఠినంగా శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కెవిపిఎస్) గుంటూరు జిల్లా కార్యదర్శి జె.నవీన్ ప్రకాష్ డిమాండ్ చేశారు. స్థానిక దళితవాడలోని కమ్యూనిటీ హాల్ వద్ద శనివారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నవీన్ ప్రకాష్ మాట్లాడుతూ, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేశవ్యాప్తంగా దళితుల మీద దాడులు, దళిత మహిళలపై అత్యాచారాలు తీవ్రమయ్యాయని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానించే చర్యలకు బిజెపి నాయకత్వం వహిస్తోందని అన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా పదేపదే అంబేద్కర్ పేరును ఉచ్చరించటం కంటే దేవుని నామాన్ని స్తుతిస్తే పుణ్యం వస్తుందని పార్లమెంటు సాక్షిగా అనడం వారి దళిత వ్యతిరేక ధోరణికి అద్దం పడుతోందని మండిపడ్డారు. రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దళితుల మీద తీవ్రమైన దాడులు, వివక్ష పెరిగిందని నేషనల్ క్రైమ్ రిపోర్టే తెలియజేస్తుందన్నారు. ఆంధ్ర బిజెపి (బాబు జగన్ పవన్) సంపూర్ణ మద్దతు తో ఈ చర్యలు జరుగుతున్నాయి అని విమర్శించారు. కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు పి.బాబురావు జె.చిరంజీవి, పి.నరసింహారావు, కె.రత్తయ్య, వి.కోటేశు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జె.నవీన్ ప్రకాష్

పురపాలక సంఘ మాస్టర్ ప్లాన్‌పై 6న సమావేశం

ప్రజాశక్తి - తెనాలి

పురపాలక సంఘం మాస్టర్ ప్లాన్ తయారీని మెసర్స్ ఆర్ వి ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కు ఏపీ సి ఆర్ డిఏ అప్పగించిందని కమిషనర్ జె.రామ అప్పలనాయుడు శనివారం తెలిపారు. మాస్టర్ ప్లాన్, విజన్ డాక్యుమెంట్ల తయారీలో స్థానిక ప్రజలు, సంస్థలు, కమ్యూనిటీ గ్రూపుల సలహాలు, సూచనలు స్వీకరించేందుకు పురపాలక సంఘ కార్యాలయంలో ఈనెల 6న సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున సమావేశంలో పాల్గొని సలహాలు సూచనలు తెలపాలని ఆయన కోరారు.

ఆటోలో ప్రయాణిస్తున్న మంత్రి లోకేష్

ఉండవల్లిలో సందడే- సందడి

ప్రజాశక్తి- తాడేపల్లి

ఉండవల్లిలో శనివారం సందడి నెలకొంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఆటో డ్రైవర్ల సేవ కార్యక్రమంలో భాగంగా ముగ్గురు నాయకులు ఆటోలు ఎక్కి హల్ చల్ చేశారు. సీతానగరం వరకు ఆటోలో ప్రయాణించారు. అక్కడకు వచ్చిన కార్యకర్తలను పలకరించారు. కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చారు. తీన్మార్ డప్పులతో స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున ఆటో డ్రైవర్‌లు, ఆ పార్టీ కార్యకర్తలు తరలిరావడంతో ఆ ప్రాంతమంతా సందడి నెలకొంది.

పతిజ్ఞ చేస్తున్న సూపర్ వైజర్ పి.మాధవి

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణ ద్వారా వాతావరణం కలుషితం కాకుండా స్వచ్ఛమైన గాలి, నీరు చెట్లను పెంచడం ద్వారా అందరికి ఆక్సిజన్ అందుతుందని సూపర్ వైజర్ పి.మాధవి అన్నారు. 8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవంలో భాగంగా శనివారం తిమ్మాపురం, ప్రత్తిపాడు యాదవ పాలెం అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ మాట్లాడుతూ పెరటిలో పండ్ల చెట్లను, ఆకు కూరలను కాయ కూరగాయలను తప్పని సరిగా పెంచాలని అన్నారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలన్నారు. ఆహారపు అలవాట్లు మార్పులు చేసుకోవాలి సూచించారు. ఈ కార్యక్ర మంలో బాలింతలు, తల్లులు, అంగన్‌వాడీ టీచర్లు, పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న రిజిస్ట్రార్ సంహాచలం

జేన్ గూడాల్ పరిశోధనలను ఆదర్శంగా తీసుకోవాలి

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ప్రఖ్యాత పర్యావరణవేత్త ఎథోలాజిస్ట్, ప్రిమటాలజిస్ట్, ఆంత్రోపాలజిస్ట్ మరియు జీవహక్కుల పోరాట యోధురాలు జేన్ గుడాల్ చేసిన పరిశోధనలను విద్యార్థులు, పరిశోధకులు ఆదర్శంగా తీసుకోవాలని వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం కోరారు. శనివారం వర్సిటీలోని రిజిస్ట్రార్ కార్యాల యంలో గూడాల్ సంతాప సభ ఏర్పాటు చేశారు. చిత్రపటానికి పూలమాలలు వేసి వర్సిటీ అధికారులు నివాళురల్పించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం మాట్లాడుతూ టాంజానియాలోని గోంబే స్ట్రీమ్ నేషనల్ పార్క్‌లో చింపాంజీల మీద ఆమె పరిశోధనలు చేశారని తెలిపారు. జీవ సంక్షేమం, పర్యావరణ పరిరక్షణపై ఆమె చేసిన కృషిని యువ పరిశోధకులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. పర్యావరణ విభాగాధిపతి ఆచార్య స్వామి, బిఓఎస్ చైర్మన్ డాక్టర్ పి.బ్రహ్మాజీరావు మాట్లాడారు. వర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య చేబ్రోలు లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

డెల్టా రైతులను వెంటాడుతున్న ముంపు

వీక్షణం

డెల్టా రైతులకు ముంపు సమస్యలు తొలగడంలేదు. అవసరానికి మించి వర్షాలు కురవడం వల్ల పొలాల్లో నీరు బయటకు పోక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి ఏటా ఖరీఫ్ సీజన్‌లో ఈ సమస్య రైతులను వెంటాడుతోంది. పైర్లు నీట మునిగి నష్టపోతున్నారు. పంట ఎదుగుదల దశలో ముంపు సమస్యవచ్చి నష్టం జరిగినా నష్టపరిహారం వచ్చే అవకాశం లేదని అధికారులు చెబుతున్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సాగులో ప్రాథమిక దశలోనే పైర్లు దెబ్బతిని రైతులు లబోదిబోమంటున్నారు. ఆగస్టు 13, 14 తేదీల్లో కురిసిన అతి భారీ వర్షాల నష్టపోయిన పైర్లకు అంచనాలు రూపొందించేలోగానే మళ్లీ 27 తేదీన కురిసిన వర్షం రైతులను మరింత కుంగదీసింది. ప్రధానంగా వరి, పత్తి, మొక్కజొన్న, శనగ తదితర పంటలు సాగు చేసిన రైతులకు ముంపు సమస్యలతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే 70 వేల ఎకరాల్లో వరి పైరు నీట మునిగి రైతులు ఎకరాకు 10 నుంచి రూ.20 వేల వరకు నష్టపోయారు. కొంత మంది రైతులు రెండు సార్లు వెదపద్ధతిలో సాగు చేశారు. రెండు సార్లు వరి వేసిన రైతులకు ఎకరాకు రూ.20 వేలు పెట్టుబడి పెట్టి నష్టపోయారు. 70 వేల ఎకరాల్లో ఏ పంట వేయాల్లో అర్ధంకాక రైతులు అయోమయంలో ఉన్నారు. అధిక వర్షాలతో పాటు కాల్వలను సకాలంలో మరమ్మతులు చేయకపోవడం, కాల్వకట్టలు బలహీనంగా ఉన్నా పట్టించుకోకపోవడం వల్ల గండ్లు పడి పొలాల్లోకి నీరు అధికంగా చేరింది. నెల రోజుల్లో కురవాల్సిన వర్షం ఒక్క రోజులో కురవడం వల్ల చేబ్రోలు, పెదకాకాని, దుగ్గిరాల, కొల్లిపర మండలాల్లో గత మూడు నెలల కాలంలో పలు మార్లు పైర్లు దెబ్బతిన్నాయి. కొల్లిపర మండలంలో ఇటీవల ముంపు సమస్య ఏర్పడి లంక గ్రామాల్లో ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని కొల్లూరు, భట్టిప్రోలు, రేపల్లే వరకు ముంపు సమస్య ప్రతి ఏటా ఉత్పన్నం అవుతున్నా శాశ్వత పరిష్కారం లభించడం లేదు. అధిక వర్షాల వల్ల మెట్ట ప్రాంతంలో కూడా వాగులు పొంగి పొలాలను ముంచెత్తుతోంది. కృష్ణానదికి వరద రావడం వల్ల దాచేపల్లి నుంచి అమరావతి, అచ్చంపేట, తుళ్లూరు, తాడేపల్లి, దుగ్గిరాల, కొల్లిపర మీదుగా రేపల్లె వరకు ప్రతి ఏటా పంటలు, లంక గ్రామాలు ముంపునకు గురవుతున్నాయి. గత ఆగస్టులో పెదకాకాని మండలంలో గుంటూరు ఛానల్ కాల్వగట్లకు గండ్లు పడటం వల్ల ముంపు సమస్య తలెత్తింది. చేబ్రోలులో ఒకే రోజు అతి భారీ వర్షం వల్ల ముంపు సమస్య ఉత్పన్నం అయింది. ఈ ఏడాది అవసరానికి మించి వర్షం నమోదు అయిన ప్రాంతాల్లో మేడికొండూరు, తాడికొండ, మంగళగిరి, తుళ్లూరు, చేబ్రోలు, దుగ్గిరాల, పెదకాకాని ఉన్నాయి. జూన్‌లో తప్ప జులై, ఆగస్టు, సెప్టెంబరులో జిల్లాలో అవసరానికి మించి అధిక వర్షం కురిసింది. జూన్‌లో 97.1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 65.1 మిల్లీ మీటర్లు, జులైలో 164.9 మిల్లీ మీటర్లకు గాను 223 , ఆగస్టులో 164.7కి గాను 276.3, సెప్టెంబరులో 145.2 మిల్లీ మీటర్లకు గాను 245 మిల్లీ మీటర్ల వర్షం పాతం నమోదు అయింది. అయితే కొన్ని మండలాల్లోనే అధిక వర్షం పాతం నమోదు కావడం విశేషం. వీటిల్లో తుళ్లూరు, చేబ్రోలు, దుగ్గిరాల, పెదకాకాని ఉండగా ఈ మండలాల్లోనే ముంపు ఏర్పడి ఉత్పన్నం అయింది.

– ఎ.వి.డి.శర్మ

సాగర్ ప్రాజెక్టులో 24 క్రస్ట్ గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు

కొనసాగుతున్న నీటి విడుదల

ప్రజాశక్తి - విజయపురిసౌత్

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఎగువ నుంచి వరదనీటి చేరిక కొనసాగుతోంది. దీంతో సాగ ర్ శనివారం 24 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని విడుదల చేస్తున్నారు. 24గేట్లు 5 అడుగుల మేర ఎత్తి 1,88,112 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయం నుంచి సాగర్ జలాశయానికి 2,42,862 క్యూసెక్కులు వచ్చి చేరటంతో ఇక్కడ నుంచి మొత్తం ఔట్‌ఫ్లోగా 2,42,862 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. ఇక్కడ నుంచి కుడి కాలువకు 10,040, ఎడమకాలువకు 8,718, ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి 33,292, ఎస్‌ఎల్బీసీకి 2,400, వరద కాలువకు 300 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం సాగర్ జలాశయ నీటిమట్టం 587.50 అడుగులు కాగా ఇది 305.8030 టీఎంసీలకు సమానం.

శాశ్వత లోక్‌అదాలత్ సభ్యుని నియామకానికి నోటిఫికేషన్

ప్రజాశక్తి - గుంటూరు

శాశ్వత లోక్ అదాలత్ సభ్యుని నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మొదటి అదనపు, సెషన్స్ జడ్జి, ఇన్‌చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.ఎ.ఎల్.సత్యవతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను అక్టోబర్ 31వ తేదీ నాటికి సమర్పించాలని కోరారు. ప్రజా సేవారంగం – రవాణా, పోస్టల్, టెలిగ్రాఫ్, విద్యుత్, తాగునీరు, పారిశుధ్య నిర్వహణ, ఆసుపత్రి, బీమా, విద్యా, గృహ నిర్మాణం – రియల్ ఎస్టేట్, బ్యాంకింగ్ – ఆర్థిక సంస్థల నిర్వహణ, ఉపాధి హామీ తదితర రంగాల్లో తగిన అనుభవం కలిగి ఉండి, 65 సంవత్సరాలలోపు వయస్సు కలిగి ఉండాలన్నారు. దరఖాస్తు చేసే అభ్యర్థులు భారతీయులై, 2025 సెప్టెంబర్ 1వ తేదీ నాటికి 65 సంవత్సరాలు లోపు వయస్సు కలిగి ఉండాలన్నారు. దరఖాస్తులను న్యాయ సేవాధికార సంస్థలో పొందవచ్చని, సొంత చిరునామా కలిగిన కవర్‌కు తగిన పోస్టేజ్ అతికించడం, సేవా కార్యక్రమాలను వివరిస్తూ ఒక నోట్ సమర్పించాలన్నారు. సభ్యుని నియామకానికి సంబం ధించి రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యనిర్వాహక చైర్మన్ తీసుకున్న నిర్ణయం తుది నిర్ణయంగా ఉంటుందని పేర్కొన్నారు.

అన్న క్యాంటీన్‌లో ఆహారాన్ని పరిశీలిస్తున్న కమిషనర్

అన్న క్యాంటీన్‌లను నిరంతరం పర్యవేక్షించాలి

ప్రజాశక్తి - గుంటూరు

అన్నక్యాంటీన్లల్లో ఆహారం కోసం వచ్చే వారి సంఖ్య రోజురోజుకి పెరుగుతుందని, అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. క్యాంటీన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. కమిషనర్ శనివారం ఆర్టీఓ ఆఫీస్ రోడ్డులోని అన్న క్యాంటీన్‌ని పరిశీలించి, టిఫిన్ చేసి, ఆహారం తీసుకుంటున్న వారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. అన్న క్యాంటీన్లను నోడల్ అధికారులు ప్రతిరోజు పరిశీలించి, మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేయడం ద్వారా క్యాంటీన్లలో అందించే ఆహారం, ఇతర సమస్యలపై ప్రజలు తమ అభిప్రాయాలను తెలియచేయవచ్చన్నారు. క్యాంటీన్లలో లైట్లు, ట్యాప్‌ల మరమ్మతులు ఉంటే ఎప్పటికప్పుడు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.

కోవిడ్ ఫైటర్స్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

మాట్లాడుతున్న వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి

ప్రజాశక్తి - గుంటూరు

యువత ఎక్కడ ఉంటుందో అక్కడ భవిష్యత్తు ఉంటుందని, యువరక్తంతో నిండిన గుంటూరు కోవిడ్ ఫైటర్స్ చారిటబుల్ ట్రస్ట్ సామాజిక బాధ్యతను భుజాన ఎత్తుకొని బహుముఖ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎందరో కష్టాలను పంచుకోవడం ప్రశంసనీయమని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అన్నారు. శనివారం కోబాల్ట్ పేటలోని కోవిడ్ ఫైటర్స్ ఆధ్వర్యంలో అల్లాభక్షు అధ్యక్షతన ఉచిత టైలరింగ్ శిక్షణ ముగింపు కార్యక్రమం ఏర్పాటు చేశారు. లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికారత దిశగా కోవిడ్ ఫైటర్స్ బృందసభ్యులు సమిష్టిగా చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. మానవత, నేస్తం, రెడ్‌క్రాస్, కార్మెల్ సేవా సదన్ లాంటి సేవా సంస్థలు కోవిడ్ ఫైటర్స్‌కు తోడ్పాటును అందించడం శుభ పరిణామమని, నగరంలో గలస్వచ్ఛంద సేవా సంస్థలన్నింటినీ ఏకత్రాటిపైకి తీసుకొచ్చి సేవా కార్యక్రమాల పరిధిని మరింత విస్తృత పరిచి, వాటి బలోపేతానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్మెల్ సేవా సదన్ వ్యవస్థాపకులు జాక్ క్లమాకస్ మాట్లాడుతూ మానవత్వం లేని సమాజం మానవ మనుగడకు ప్రమాదకర మని, సమాజంలో ఇంకా మానవత్వం బ్రతికే ఉందని కోవిడ్ ఫైటర్స్ లాంటి సంస్థలు దృఢపరుస్తున్నాయని అన్నారు. పట్టాభిపురం సిఐ జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు టైలరింగ్‌లో శిక్షణ ఇప్పించి, వాళ్లకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బ్రైట్ హారిజన్స్ ఫౌండేషన్ వ్యవస్థాప కులు ఎం.కె.ఎస్ మొహిద్దీన్, హోప్‌విన్ హాస్పిటల్స్ వైద్యురాలు డాక్టర్ షమా సుల్తానా, నేస్తం సహ వ్యవస్థాపకులు టి.ధనుంజయరెడ్డి పాల్గొన్నారు. అనం తరం శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేసి, అర్హులైన మహిళలకు 25 నూతన కుట్టు మిషన్లను ఉచితంగా పంపిణీ చేశారు.

పీజీ సెట్‌లో 7న ఎన్‌సిసి కేటగిరి కౌన్సిలింగ్

ప్రజాశక్తి - ఎఎన్‌యు

పీజీ కోర్సుల ప్రవేశాల్లో భాగంగా ఈనెల 7వ తేదీన ఎన్‌సిసి కేటగిరి అభ్యర్థులకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుందని పీజీ ప్రవేశాల కౌన్సెలింగ్ కోఆర్డినేటర్ ఆచార్య ఆర్వీఎస్‌ఎస్‌ఎన్. రవికుమార్ శనివారం తెలిపారు. ఎన్‌సిసి కేటగిరి అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో ఉదయం 10 గంటలకు హాజరుకావాలని తెలిపారు.

ఎంబిఏ, ఎంకాం ఫలితాలు విడుదల

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పరిధిలో పీజీ రెండవ సెమిస్టర్ ఫలితాలను సిఇ అలపాటి శివప్రసాదరావు శనివారం విడుదల చేశారు. ఎంకాం, 61కి 51 మంది, ఎంబిఏ హెచ్‌ఐర్యాంలో 37కు 36మంది, ఎంబిఏ హాస్పటల్ మేనేజ్‌మెంట్‌లో 34కి 23మంది ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. రీ వాల్యూయేషనుకు ఈనెల 15వ తేదీలోగా ఒక్కొక్క పేపర్‌కు రూ.1860 చెల్లించాలని ఆయన సూచించారు.

వయోవృద్ధుల సంక్షేమానికి కృషి : సూర్యకుమారి

ప్రజాశక్తి - గుంటూరు

వయోవృద్ధుల సమస్యలను సాధ్యమైనంత వరకు సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సెక్రెటరీ సూర్య కుమారి అన్నారు. శనివారం కలక్టరేట్‌లోని ఎస్.ఆర్. శంకరన్ హాలులో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడులు జరిగాయి. వేడుకలలో సూర్యకుమారి మాట్లాడుతూ గత సంవత్సరం వరకు రాష్ట్రంలో 50 వరకు మాత్రమే వున్న వృద్ధాశ్రమాలను 84కు పెచింనట్లు తెలిపారు. మరో 13 ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించామని తెలిపారు. వయస్సు అనేది కేవలం సంఖ్య మాత్రమే అని, వయోవృద్ధులు చిన్నచిన్న ఉపయోగకరమైన కార్యక్రమాలు నిర్వహిం చడం ద్వారా ఉత్సాహంగా ఉంటారన్నారు. గ్రూప్‌గా ఏర్పడిన వయోవృద్ధులకు చిన్నపాటి కార్యక్రమాల నిర్వహణకు ఋణాలు సైతం మంజూరు చేసే అవకాశం ఉందన్నారు. వయోవృద్ధులు తమ మేధస్సును, అనుభవాలను శిశుగృహాలు, బాల సదనాలు, విభిన్న ప్రతిభావంతుల వసతి గృహాల విద్యార్థులకు స్వచ్ఛందంగా అందించాలన్నారు. ప్రతి జిల్లాలోను సీనియర్ సిటిజన్స్ భవనాల ఏర్పాటుకు స్థలాలు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని, సీనియర్ సిటిజన్ కార్డులు వాట్సప్ ద్వారా డిజిటల్ కార్డులు అందించే ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. ఫిజియోథెరఫీ, బెడ్‌సైడ్ కేర్‌కు నిధులు మంజూరు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఆసుపత్రిలో వయో వృద్ధులకు ప్రత్యేకమైన వార్డులు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నా మన్నారు. తండ్రులు, వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం ఫిర్యాదులను రెవెన్యూ డివిజన్ స్థాయిలో సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నా వివరించారు. మలి సంధ్యలో వున్న వయోవృద్ధ దంపతులు క్వాలిటీ జీవన విధానాలను అవలంబించాలన్నారు. జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ వయోవృద్ధులు సమాజంలో జీవితాన్ని విజయవంతంగా పూర్తి చేసిన అచీవర్స్ అని, వారి నుండి స్ఫూర్తి పొందాలన్నారు. సీనియర్ సిటిజన్స్ మానసిక ఆనందం కోసం డే కేర్ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. జీజీహెచ్‌లో ఏర్పాటు చేసిన వయోవఅద్దుల వార్డును మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్ది పూర్తిస్థాయిలో ప్రారంభిస్తామన్నారు. గ్రామ / వార్డు సచివాలయాల్లోని మహిళా పోలీసులు వయోవృద్ధుల రక్షణ బాధ్యతలు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని, సీనియర్ సిటిజన్స్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బి.రామాంజనేయులు, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాల, వయోవృద్ధుల సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ నారాయణస్వామి, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ జి.కోటేశ్వరరావు, డైరెక్టర్ జి. ప్రకాష్ రెడ్డి, ఎడి దుర్గాబాయి, డిఆర్‌ఓ ఎన్.ఎస్.కె. ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులను సన్మానిస్తున్న సూర్యకుమారి, కలెక్టర్, తదితరులు